1 St Year Happy Work Anniversary.

షణ్ముఖ SHANMUKHAVELUGU

RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

Good for Health    Best for Readers    THE POWER OF PEN RK

సంపుటి : 2 సంచిక : 257 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 22 జూలై 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 257 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Friday 22 July 2025 PAGES : 8 PRICE : 3/-


## సమాజానికి తిరిగి ఇవ్వడంలోనే

# నిజమైన సంతోషం



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 21)**

"పరోపకారం పరమో ధర్మః" అనేది మన భారతీయ ధర్మమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఎదుటివారికి, సమాజానికి సేవ చేయడం మన సంస్కృతిలో భాగమని, అందుకే మనది పుణ్యభూమి అయ్యిందని చెప్పారు. మనం బాగుండాలి.. మనతో పాటు నలుగురు బాగుండాలని నాడు "జన్మభూమి" కార్యక్రమం చేపట్టి సమాజంలో మార్పునకు శ్రీకారం చుట్టామని గుర్తుచేశారు. అదే స్ఫూర్తితో నేడు "జీరో పావర్టీ - పీ4" కార్యక్రమాన్ని తలపెట్టామని, దీనికి వస్తున్న స్పందన ఎంతో సంతృప్తినిస్తోందని వెల్లడిం చారు. ఇటీవల ఓ ప్రముఖ పారిశ్రామికవేత్త తిరుమల వేంకటేశ్వరస్వామికి 121 కిలోల బంగారం విరాళంగా ఇచ్చేందుకు ముందుకు వచ్చారని, భూరి విరాళాలు తితిదే చేపట్టే విద్య, వైద్యం వంటి సేవలకు ఎంతో ఉపకరిస్తుందని, ఎన్నో సత్కార్యాలకు దోహద పడుతుందన్నారు. డబ్బు సంపాదన కంటే.. -మిగతా 2లో

## అందుకే ఆయన విశ్వంభరుడు.. చిరంజీవికి పవన్‌కల్యాణ్ శుభాకాంక్షలు



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 21)**

అన్నింటినీ భరించే శక్తి తన సోదరుడు, నటుడు చిరంజీవి సొంతమని, అందుకే ఆయన విశ్వంభరుడు అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. విజయాన్ని వినమ్రతతో, అపజయాన్ని సవాలుగా స్వీకరించే పట్టుదల ఆయన్నుంచే నేర్చుకున్నానని తెలిపారు. శుక్రవారం (ఆగస్టు 22) చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు "చిరంజీవిగా ప్రేక్షకులను రంజింపచేసి ధ్రువ తారగా వెలుగొందుతున్న మా అన్నయ్యకు ప్రేమ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ఆయన తమ్ముడిగా పుట్టడం అదృష్టమైతే.. ఆయన కష్టాన్ని చిన్నప్పటి నుంచి చూస్తూ పెరగడం ఒక గొప్ప అనుభవం. వెల కట్టలేని జీవిత పాఠం. సాధారణ కుటుంబం నుంచి వచ్చిన చిరంజీవి ఒక అసాధారణ వ్యక్తిగా విజయాలు సాధించి ఎల్లలు దాటి కీర్తిప్రతిష్ఠలు సాధించడం నాకే కాదు.. నాలాంటి ఎందరికో స్ఫూర్తి. చిరంజీవి కీర్తికి పొంగిపోలేదు, విమర్శలకు కుంగిపోనూ లేదు. పితృ సమానుడైన అన్నయ్యకు, మాతృ సమానురాలైన వదినకు భగవంతుడు సంపూర్ణ ఆయుస్సుతో కూడిన ఆరోగ్య సంపదను ప్రసాదించాలని మనసారా కోరుకుంటున్నా" అని పవన్ పేర్కొన్నారు. ఈ మేరకు జనసేన పార్టీ తమ సోషల్ మీడియాలో పోస్టు పెట్టింది. ఫొటోలు షేర్ చేసింది.

చిరంజీవి పుట్టినరోజును పురస్కరించుకుని 'విశ్వంభర' టీమ్ అభిమానులకు కానుక ఇచ్చింది. ఆ మూవీ గ్లింప్స్‌ను తాజాగా రిలీజ్ చేసింది. వశిష్ఠ తెరకెక్కిస్తున్న ఈ సోషియో ఫాంటసీ చిత్రం వచ్చే ఏడాది వేసవిలో ప్రేక్షకుల ముందుకు రానుంది. మరోవైపు, 'మెగా 157' (వర్కింగ్ టైటిల్) పేరును శుక్రవారం ప్రకటించనున్నారు. ప్రత్యేక వీడియో రానుంది. దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న చిత్రమిది.

## భారత్‌లో మరింత విస్తరించండి రష్యా కంపెనీలకు జైశంకర్ ఆహ్వానం



**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఆగస్టు 21)**

భౌగోళిక రాజకీయ సవాళ్లను ఎదుర్కొనేందుకు రష్యా, భారత్‌లు నూతన మార్గాలు అన్వేషించి ముందుకుసాగాలని విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ పేర్కొన్నారు. ఇందులోభాగంగా భారత్‌లోని కంపెనీల్లో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించిన ఆయన, తద్వారా వ్యాపారాన్ని మరింత విస్తృత పరచుకోవాలని పిలుపునిచ్చారు. రష్యా నుంచి చమురు కొనుగోలు ఆపాలని అమెరికా ఒత్తిడి తెస్తున్న వేళ మాస్కోలో కీలక పర్యటన చేపట్టిన జైశంకర్.. ఇరుదేశాలు సృజనాత్మకంగా ముందుకుసాగాలన్నారు.
పాశ్చాత్య దేశాల ఆంక్షలు ఎదుర్కొంటున్న -మిగతా 2లో

## ఎస్సీ వర్గీకరణను ఆమోదించిన కర్ణాటక సర్కారు



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 21)**

కర్ణాటక ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలు చేసేందుకు సిద్ధమైంది. ఈ మేరకు మంగళవారం విధానసభ సమావేశాల్లో కర్ణాటక సీఎం సిద్ధరామయ్య ఓ ప్రకటన చేశారు. ఏడాది క్రితం జస్టిస్ హెచ్.ఎన్.నాగమోహన్‌దాస్ నేతృత్వంలో ఏర్పాటైన ఏకసభ్య సమితి రూపొందించిన నివేదికను ఇప్పటికే స్వీకరించిన సర్కారు మంగళవారం రాత్రి మంత్రి వర్గ సమావేశాల్లో చర్చించి పలు సవరణలతో ఆమోదించింది. -మిగతా 2లో

## మద్యం కేసులో ఏపీ ప్రభుత్వం సంచలన నిర్ణయం



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 21)**

మద్యం కేసులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడు, ఏ1 గా ఉన్న రాజ్ కెసిరెడ్డి ఆస్తులను జప్తు చేయాలని కూటమి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. మద్యం విధాన వ్యవహారంలో అక్రమాలకు పాల్పడడం ద్వారా కెసిరెడ్డి సుమారు రూ.13 కోట్ల విలువైన ఆస్తులు కొనుగోలు చేసినట్లు సిట్ అధికారులు గుర్తించారు. కెసిరెడ్డి తన -మిగతా 2లో



## ట్రంప్ శాంతి చర్చల వేళ.. 574 డ్రోన్లతో విరుచుకుపడిన రష్యా..

**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఆగస్టు 21)**

రష్యా- ఉక్రెయిన్ ల మధ్య యుద్ధం ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. దీనిపై ఇరుదేశాల అధినేతలతో భేటీ అయ్యి చర్చలు కూడా జరిపారు. ఈ క్రమంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. దాదాపు 500కు పైగా డ్రోన్‌లతో రష్యా విరుచుకుపడిందని -మిగతా 2లో

## ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో వైసీపీ మద్దతు ఎవరికో ప్రకటించిన బొత్స సత్యనారాయణ

### ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థికి వైసీపీ మద్దతు

### ఎన్డీయే అభ్యర్థి రాధాకృష్ణన్‌కే ఓటు వేస్తామని బొత్స వెల్లడి

### కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఏర్పడిన పార్టీ వైసీపీ అని స్పష్టీకరణ



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 21)**

ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో అధికార ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు మద్దతు ఇవ్వాలని తమ పార్టీ నిర్ణయించినట్టు వైసీపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ వెల్లడించారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ కీలక ప్రకటన చేశారు. బీజేపీ నాయకులు తమను సంప్రదించి మద్దతు కోరారని, దీనికి తమ పార్టీ సానుకూలంగా స్పందించిందని ఆయన తెలిపారు.

ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ, తమ పార్టీ ఆవిర్భావమే కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా జరిగిందని గుర్తుచేశారు. గతంలో జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో కూడా ఎన్డీయే అభ్యర్థికే మద్దతు ఇచ్చామని ఆయన పేర్కొన్నారు. కేవలం ఎన్నికల్లోనే కాకుండా, -మిగతా 2లో

## అధికారిక భాష కమిషన్ పేరు మార్పు.. 33 అంశాలకు ఏపీ కేబినెట్ ఆమోదం



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 21)**

ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో నిర్వహించిన మంత్రివర్గ సమావేశంలో మొత్తం 33 అజెండా అంశాలకు ఆమోదం లభించింది. 51వ సీఆర్‌డీఏ సమావేశం ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది. రాజధాని పరిధి 29 గ్రామాల్లో రూ.904 కోట్లతో మౌలిక వసతుల కల్పనకు పచ్చజెండా ఊపింది. ఏపీ సర్క్యులర్ ఎకానమీ, వేస్ట్ రీసైక్లింగ్ పాలసీ (4.0) 2025-30కి ఆమోదం తెలిపింది.

పర్యాటక ప్రాజెక్టులకు ప్రభుత్వ భూముల కేటాయింపు మార్గదర్శకాలకు ఆమోద ముద్ర వేసింది. సీఆర్‌డీఏ పరిధిలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. గ్రామ, వార్డు సచివాలయాల్లో డిప్యూటేషన్, ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన 2,778 పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అధికారిక భాష కమిషన్ పేరును 'మండలి వెంకట కృష్ణారావు అధికారిక భాష కమిషన్'గా మార్పునకు ఆమోదం తెలిపింది. -మిగతా 2లో

## భారత్-చైనా వాణిజ్యం.. సరిహద్దుపై నేపాల్ అభ్యంతరంపై తీవ్రంగా స్పందించిన భారత్

### లిపులేఖ్ పాస్ ద్వారా చైనాతో వాణిజ్యంపై నేపాల్ అభ్యంతరం




**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, ఆగస్టు 21)**

చర్చల ద్వారా సమస్య పరిష్కారానికి సిద్ధమని భారత్ ప్రకటనఉత్తరాఖండ్‌లోని లిపులేఖ్ పాస్ ద్వారా చైనాతో సరిహద్దు వాణిజ్యాన్ని తిరిగి ప్రారంభించడంపై నేపాల్ వ్యక్తం చేసిన -మిగతా 2లో

## రష్యా నుంచి చమురు: అమెరికాకు జైశంకర్ ఘాటు కౌంటర్

### రష్యా చమురు కొనుగోళ్లపై పశ్చిమ దేశాలకు జైశంకర్ గట్టి సమాధానం



**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఆగస్టు 21)**

రష్యా నుంచి భారత్ ఇంధనం కొనుగోలు చేయడంపై పశ్చిమ దేశాల నుంచి వస్తున్న విమర్శలను భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ గట్టిగా తిప్పికొట్టారు. రష్యా నుంచి అత్యధికంగా చమురు, గ్యాస్ కొనుగోలు చేస్తున్నది భారత్ కాదని, చైనా, యూరోపియన్ యూనియన్‌లే ఆ స్థానంలో -మిగతా 2లో

## పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సీఐ వెంకటేశ్వర్లు



(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, ఆగస్టు 21)
కొనకనమిట్ల పోలీస్ స్టేషన్‌ను పొదిలి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ టి వెంకటేశ్వర్లు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. పోలీస్ స్టేషన్ లోని రికార్డులను పరిశీలించి, క్రైమ్ రిపోర్ట్ పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాత్రి వేళల్లో చోరీలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రోడ్డు ప్రమాదాల నివారణ వంటి అంశాల పై పోలీసు సిబ్బందికి తగు సూచనలు, సలహాలు అందజేసారు. విద్యార్థులకు సైబర్ నేరాల గురించి పలు అంశాలపై అవగాహన కల్పించాలని పోలీస్ సిబ్బందికి సూచించారు.

## అక్రమ కేసు కొట్టివేత ఎస్ఎఫ్ఐ విజయం

ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు
9 సంవత్సరాలు, 90 వాయిదాలు తర్వాత కొట్టివేత



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 21)
హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రజాస్వామ్య పంథాలో ధర్నా చేశారు. దీని పై ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్‌లో అక్రమ కేసు నమోదు చేశారు. 9 సంవత్సరాలు 90 వాయిదాల తర్వాత కేసు పూర్తిగా కొట్టివేయబడింది.
విద్యార్థుల సమస్యల పరిష్కారం కోరడం నేరం కాదు. ప్రజాస్వామ్యంలో ఉద్యమం హక్కు, దాన్ని అణచివేయలేరు. నిజం పక్కన నిలబడితే విజయం ఖాయం. అన్యాయానికి ఎదురొడ్డి నిలబడండి, భయపడకండి. ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడితే కేసులు కూలిపోతాయని ఎస్ఎఫ్ఐ నాయకులు అన్నారు. ప్రతి విద్యార్థి, ప్రతి ప్రజా పోరాట నాయకుడు, నిజం కోసం నిరంతరం పోరాడండి. "న్యాయం ఆలస్యమైనా విజయం ఖాయం. 'ప్రజా ఉద్యమాలపై పెట్టిన కేసులు నిలవవు!" "సత్యం కోసం పోరాడినవారిని చరిత్ర గెలిపిస్తుంది అని తెలిపారు.!"

## కనీస వేతనాలు పెంచాలి నల్ల రిబ్బన్‌లతో అంగన్వాడీ కార్యకర్తల నిరసన





(షణ్ముఖ వెలుగు, కొండపి, ఆగస్టు 21)
కొండపిలోఎమ్మార్వో ఆఫీస్ బయట తమ కనీస వేతనాల పెంచాలంటూ నల్ల రిబ్బన్‌లతో అంగన్వాడీ కార్యకర్తలు నిరసన తెలియజేశారు. ఎలక్షన్ ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలుచేయాలని, తమ కనీస వేతనం రూ.26,000 పెంచాలంటూ, పని భారం తగ్గించాలని, మొబైల్ యాప్ నుండి పని ఒత్తిడి తగ్గించాలని కోరుతూ కొండపి ఎమ్మార్వో శ్రీనివాసరావు ను కలిసి వినతి పత్రం అందజేసారు. కొండపి సెక్టార్ 1, సెక్టార్ 2 పరిధిలోని అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, అనంతరం స్త్రీ శిశుసంక్షేమ శాఖ సీడీపీవో ఆఫీస్ నందు సీనియర్ అసిస్టెంట్ శీనుకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, సిపిఎం కార్యదర్శి కేజీ మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## సమాజానికి తిరిగి ఇవ్వడంలోనే నిజమైన సంతోషం

దాన్ని తిరిగి సమాజంపై ఖర్చు చేయడమే ఎక్కువ తృప్తిని, నిజమైన సంతోషాన్ని ఇస్తుంది అనడంలో సందేహం లేదని చెప్పారు. సమాజంలో సంపద సృష్టించిన ప్రతి ఒక్కరూ మంచి మనసుతో తిరిగి సమాజం కోసం వెచ్చించేందుకు ముందుకు రావాలని కోరారు. ఇదో గొప్ప ఆదర్శంగా నిలిచి ఎన్నో మార్పులకు నాంది పలకాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.
సీఎం సమక్షంలో ఏపీఎం టెర్మినల్స్‌తో మారిటైమ్ బోర్డు ఒప్పందం చేసుకుంది. ఏపీఎం సంస్థ పోర్టుల్లో మౌలిక సౌకర్యాలు, నిర్వహణ చేపట్టనుంది. రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట పోర్టుల నిర్వహణను చేపట్టనుంది. ఓడరేవుల్లో టెర్మినల్స్, కార్గో హ్యాండ్లింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేయనుంది. రూ. 9 వేల కోట్లతో కార్గో హ్యాండ్లింగ్, టెర్మినల్స్‌ను ఏర్పాటు చేసేందుకు సిద్ధమైంది.

## ఎస్సీ వర్గీకరణను ఆమోదించిన కర్ణాటక సర్కారు

సిద్ధరామయ్య ఈ వర్గీకరణ నివేదికను సభలో ప్రవేశపెట్టారు. 101 ఉపజాతులున్న ఎస్సీలకు రాష్ట్రంలో 17 శాతం రిజర్వేషన్ అమలవుతోంది. వీటిని లెఫ్ట్, రైట్, స్పృశ్య కేటగిరీలుగా వర్గీకరించారు. లెఫ్ట్ 6, రైట్ కేటగిరీలకు 6 శాతం, స్పృశ్య కేటగిరీకి 5 శాతం రిజర్వేషన్‌ను కల్పించారు. ఈ వర్గీకరణ ఆధారంగానే రానున్న నియామకాలన్నీ చేపట్టనున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

## మద్యం కేసులో ఏపీ ప్రభుత్వం సంచలన నిర్ణయం

కుటుంబ సభ్యులతో పాటు బంధుమిత్రుల పేర్లతోనూ ఆస్తులు కొనుగోలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఆయన ఆస్తులను జప్తు చేయాలని ఆదేశాలు జారీ చేసింది.

## ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో వైసీపీ మద్దతు ఎవరికో ప్రకటించిన బొత్స సత్యనారాయణ

పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక కీలక బిల్లులకు కూడా వైసీపీ మద్దతు తెలిపిందని వివరించారు. దేశ ప్రయోజనాల దృష్ట్యా, అనవసరమైన 'నంబర్ గేమ్' ఉండకూడదనే ఉద్దేశంతోనే ఎన్డీయేకు మద్దతు ఇస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.
గతంలో రాష్ట్రపతి ఎన్నికల్లో ప్రణబ్ ముఖర్జీకి, ఆ తర్వాత ద్రౌపది ముర్ముకు కూడా మద్దతు ఇచ్చిన విషయాన్ని బొత్స గుర్తుచేశారు. అంతేకాకుండా, 2019లో ఆర్టికల్ 370 రద్దు, రైతు చట్టాలు, వన్ నేషన్ వన్ ఎలక్షన్ ప్రతిపాదన వంటి అంశాల్లోనూ కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలిచామని తెలిపారు.

## అధికారిక భాష కమిషన్ పేరు మార్పు.. 33 అంశాలకు ఏపీ కేబినెట్ ఆమోదం

పలు అంశాలు..

తోట వెంకటాచలం (కాకినాడ) లిఫ్ట్ ఇరిగేషన్ కాలువ అభివృద్ధి పనులకు ఆమోదం
పంచాయతీరాజ్ చట్టంలోని పలు సెక్షన్ల చట్ట సవరణకు ఆమోదం
కడప మైలవరంలో 250 మెగా వాట్ల సోలార్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటుకు ఆమోదం
అదానీ సోలార్ ఎనర్జీకి 200.05 ఎకరాలు కేటాయింపునకు ఆమోదం
గుంటూరు తెదేపా కార్యాలయ భూమి లీజు కాలపరిమితి పెంపునకు ఆమోదం
చిత్తూరు సీహెచ్‌సీని 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి,
56 కొత్త పోస్టుల మంజూరు ప్రతిపాదనలకు ఆమోదం
నాలా పన్ను 4 శాతంలో 70 శాతం స్థానిక సంస్థలకు,
30 శాతం అథారిటీలకు ఇవ్వాలని ఆదేశాలు
ఏపీ యాచక నిరోధక చట్టసవరణ ముసాయిదా బిల్లుకు ఆమోదం
మద్యం ప్రాథమిక ధరలు, విదేశీ మద్యం బ్రాండ్‌లకు టెండర్ కమిటీ సిఫార్సులకు ఆమోదం

## భారత్-చైనా వాణిజ్యం.. సరిహద్దుపై నేపాల్ అభ్యంతరంపై తీవ్రంగా స్పందించిన భారత్

అభ్యంతరాలను భారత్ తీవ్రంగా ఖండించింది. నేపాల్ వాదనలకు ఎలాంటి చారిత్రక ఆధారాలు లేవని స్పష్టం చేసింది. ఏకపక్షంగా భూభాగాలను తమవని చెప్పుకోవడం సరికాదని గట్టిగా బదులిచ్చింది. ఈ విషయంపై భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ, "ఈ విషయంలో మా వైఖరి చాలా స్పష్టంగా, స్థిరంగా ఉంది. లిపులేఖ్ పాస్ ద్వారా భారత్, చైనా మధ్య సరిహద్దు వాణిజ్యం 1954లోనే ప్రారంభమైంది. దశాబ్దాలుగా ఇది కొనసాగుతోంది. ఇటీవల కోవిడ్, ఇతర కారణాల వల్ల వాణిజ్యానికి అంతరాయం కలిగింది. ఇప్పుడు దాన్ని తిరిగి ప్రారంభించడానికి ఇరు దేశాలు అంగీకరించాయి" అని తెలిపారు.
"ఇక భూభాగాలపై వాదనల విషయానికొస్తే, వాటికి ఎలాంటి చారిత్రక వాస్తవాలు, ఆధారాలు లేవు. ఏకపక్షంగా, కృత్రిమంగా భూభాగాలను విస్తరించుకుంటూ చేసే వాదనలు నిలబడవు" అని ఆయన అన్నారు. చర్చలు, దౌత్య మార్గాల ద్వారా సరిహద్దు సమస్యలను పరిష్కరించుకోవడానికి నేపాల్‌తో నిర్మాణాత్మక చర్చలకు భారత్ ఎప్పుడూ సిద్ధంగా ఉందని జైస్వాల్ స్పష్టం చేశారు.
చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ భారత పర్యటన సందర్భంగా లిపులేఖ్ పాస్‌తో పాటు హిమాచల్ ప్రదేశ్‌లోని షిప్కి లా, సిక్కింలోని నాథూ లా పాస్‌ల ద్వారా వాణిజ్యాన్ని పునఃప్రారంభించాలని భారత్, చైనా నిర్ణయించాయి. ఈ నిర్ణయం వెలువడిన వెంటనే నేపాల్ విదేశాంగ శాఖ అభ్యంతరం వ్యక్తం చేసింది. లింపియధుర, లిపులేఖ్, కాలాపానీ ప్రాంతాలు తమ దేశ అంతర్భాగమని, తమ నూతన మ్యాప్‌లో వాటిని చేర్చామని, దీనికి రాజ్యాంగబద్ధత కూడా ఉందని నేపాల్ ఓ ప్రకటనలో పేర్కొంది. అయితే నేపాల్ వాదనలను భారత్ కొట్టిపారేసింది.

## రష్యా నుంచి చమురు: అమెరికాకు జైశంకర్ ఘాటు కౌంటర్

ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. రష్యా పర్యటనలో ఉన్న ఆయన గురువారం ఒక మీడియా సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు."రష్యా నుంచి మేమేమీ అతిపెద్ద చమురు కొనుగోలుదారులం కాదు, ఆ స్థానంలో చైనా ఉంది. అలాగే, సహజ వాయువును అత్యధికంగా కొంటున్నది యూరోపియన్ యూనియన్. 2022 తర్వాత రష్యాతో వాణిజ్యాన్ని విపరీతంగా పెంచుకున్న దేశాల్లో కూడా మేము లేము" అని జైశంకర్ వివరించారు. ఈ విషయంలో భారత్‌ను లక్ష్యంగా చేసుకోవడం సరికాదని ఆయన పరోక్షంగా సూచించారు.గతంలో అమెరికా వైఖరిని గుర్తుచేస్తూ జైశంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "ప్రపంచ ఇంధన మార్కెట్‌ను స్థిరీకరించేందుకు అవసరమైతే రష్యా నుంచి కూడా చమురు కొనాలని గత కొన్నేళ్లుగా చెబుతూ వచ్చింది అమెరికాయే. వాళ్ల మాట ప్రకారమే మేం నడుచుకున్నాం. యాదృచ్ఛికంగా, మేం అమెరికా నుంచి కూడా చమురు కొనుగోలు చేస్తున్నాం, ఆ పరిమాణం కూడా పెరిగింది. అలాంటప్పుడు ఇప్పుడు ఈ విమర్శల వెనుక ఉన్న తర్కం ఏమిటో మాకు అర్థం కావడం లేదు" అని ఆయన అన్నారు.ఉక్రెయిన్ సంక్షోభం విషయంలో రష్యాను నిలువరించేందుకే భారత ఉత్పత్తులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలు విధించారని అమెరికా వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ మంగళవారం చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో జైశంకర్ ఈ విధంగా స్పందించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## ట్రంప్ శాంతి చర్చల వేళ.. 574 డ్రోన్లతో విరుచుకుపడిన రష్యా..

కీవ్ ఆరోపించింది. ఉక్రెయిన్ వైమానిక దళం ఈమేరకు గురువారం ఓ ప్రకటనలో పేర్కొంది. తమ దేశంలోని పశ్చిమ ప్రాంతాలు లక్ష్యంగా ఈ దాడి జరిగినట్లు తెలిపింది. 574 డ్రోన్లు, 40 క్షిపణులు తమవైపు దూసుకువచ్చాయని వెల్లడించింది. రష్యా చేసిన వైమానిక దాడుల్లో ఈ ఏడాది ఇదే అతిపెద్దదని పేర్కొంది. ఈ దాడుల్లో ఒకరు ప్రాణాలు కోల్పోగా.. 15 మంది గాయపడ్డారని స్థానిక అధికారులు తెలిపారు. కాగా.. పశ్చిమ ఉక్రెయిన్‌లోని ప్రధాన అమెరికన్ ఎలక్ట్రానిక్స్ తయారీ సంస్థపై రష్యా దాడి చేసిందని ఆ దేశ విదేశాంగ మంత్రి ఆంద్రీ సిబిహా పేర్కొన్నారు. అయితే, దాడికి సంబంధించి ఆయన ఎలాంటి వివరాలు వెల్లడించలేదు. సుమారు నాలుగేళ్లుగా రష్యా- ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధం కొనసాగుతుంది. దీని ముగింపునకు ఇటీవల కీలక అడుగులు పడ్డాయి. అలాస్కా వేదికగా రష్యా అధ్యక్షుడు పుతిన్ తో ట్రంప్ భేటీ అయ్యి కీవ్‌లో శాంతి నెలకొల్పడంపై చర్చించారు. ఆ చర్చల్లో ఎలాంటి ఒప్పందం జరగనప్పటికీ.. అవి సానుకూలంగా జరిగాయని ఇరువురు నేతలు ప్రకటించారు. ఈక్రమంలో వాషింగ్టన్‌లో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తో పాటు యూరోపియన్ నేతలతో సమావేశమయ్యారు. ఉక్రెయిన్‌తో పాటు ఐరోపాకూ అమెరికా నుంచి భద్రతాపరంగా హామీ కావాలని వారు కోరారు. ఈ క్రమంలోనే పుతిన్, జెలెన్‌స్కీల మధ్య త్రైపాక్షిక భేటీ ఏర్పాటుచేస్తానని ట్రంప్ చెప్పారు. ఇది ఎప్పుడు, ఎక్కడ ఉంటుందనే దానిపై ఇప్పటివరకు ఎలాంటి స్పష్టత లేదు. ఈనేపథ్యంలో రష్యా దాడులు చేయడం గమనార్హం.

## భారత్‌లో మరింత విస్తరించండి రష్యా కంపెనీలకు జైశంకర్ ఆహ్వానం

రష్యా నుంచి చమురు కొనుగోళ్లు నిలిపేయాలని.. లేదంటే అధిక పన్నులు విధిస్తామని భారత్‌పై అమెరికాబెదిరింపులకు దిగుతున్న విషయం తెలిసిందే. ఈక్రమంలో రష్యాలో పర్యటిస్తున్న జైశంకర్.. రష్యా ఫస్ట్ డిప్యూటీ ప్రైమ్ మినిస్టర్ డెనిస్ మంటురోవ్‌తో భేటీ అయ్యారు. వాణిజ్యం, ఆర్థిక, సాంకేతిక, సాంస్కృతిక అంశాలపై చర్చలు జరిపారు. ఈ ఏడాది చివరలో భారత్‌లో పుతిన్ పర్యటనకు సంసిద్ధత లక్ష్యంతో విదేశాంగ మంత్రి పర్యటన కొనసాగుతోంది.ఈసందర్భంగా ఇరుదేశాలు ద్వైపాక్షిక వాణిజ్యాన్ని మరింత విస్తరించుకోవడంతోపాటు వివిధ అంశాల్లో సహకరించుకోవాలని జైశంకర్ పిలుపునిచ్చారు. ఎక్కువగా, విభిన్నంగా చేయడమే ఇరువురి వాణిజ్యసూత్రంగా ఉండాలని అభిప్రాయపడ్డారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థికవ్యవస్థ అని గుర్తుచేసిన ఆయన.. మేక్ ఇన్ ఇండియా వంటి కార్యక్రమాలతో విదేశీ వాణిజ్యానికి కొత్త ద్వారాలు తెరిచిందన్నారు. భారత్‌లో రష్యా కంపెనీల వ్యాపార విస్తరణకు ఇది మరింత దోహదం చేస్తుందన్నారు.

# వినాయక విగ్రహాలకు పోలీస్ అనుమతులు తప్పనిసరి



(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, ఆగస్టు 21)
మండలంలో రాజకీయాలతో సంబంధం లేకుండా పండుగను సంతోషకరమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎస్.ఐ. కే మాధవరావు సూచించారు. ఈనెల 27 వ తేదీ నుంచి మొదలుకానున్న వినాయక చవితి (గణేష్ నిమజ్జనం) వేడుకలను వివాదాలకు దూరంగా, చట్ట పరిధిలో, శాంతియుతంగా సంతోషకరమైన వాతావరణంలో జరుపుకోవాలని కనిగిరి నియోజకవర్గం హనుమంతునిపాడు సబ్ ఇన్స్పెక్టర్ కె మాధవరావు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్, కనిగిరి డిఎస్ పి సాయి ఈశ్వర్ యశ్వంత్, కనిగిరి సిఐ ఖాజావలి ఆదేశాలతో స్థానిక కార్యాలయంలో సమావేశం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఆయన గణేష్ నిమజ్జనం సందర్భంగా ఏర్పాటు చేసే గణేష్ విగ్రహాల కు పోలీస్ అనుమతులు, సంబంధిత వివిధ శాఖల %వ% అనుమతులు తప్పనిసరిగా ఉండాలి అని సూచించారు. విగ్రహాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు విగ్రహాల వద్ద పగలు రాత్రి అనే తేడా లేకుండా అందుబాటులో ఉండాలని, ముఖ్యంగా విద్యుత్ పరికరాలు వినియోగించే సమయంలో చిన్నపిల్లలు మహిళలు దూరంగా ఉండేటట్లు చూసుకోవాలని తెలిపారు. గణేష్ విగ్రహాలను రోడ్లపై ఏర్పాటు చేయకూడదని, వివాదాస్పద స్థలాలలో కూడా ఏర్పాటు చేయకూడదని అన్నారు. విగ్రహాల వద్ద డీజేలు ఏర్పాటుచేసి నివాసముండే చుట్టుపక్కల ప్రజలకు ఇబ్బందులు కలిగించకూడదని అన్నారు. అత్యంత ముఖ్యమైన విషయం మద్యం సేవించి విగ్రహాల వద్ద వీరంగం సృష్టిస్తే లాఠీలకు పని చెప్తామని హెచ్చరించారు. వినాయక చవితి, వినాయక నిమజ్జనం మొత్తం కార్యక్రమాలు డ్రోన్ కెమెరా ద్వారా పర్యవేక్షిస్తామని తెలిపారు. . ఎవరు కూడా ఎలాంటి రాజకీయ సంబంధమైన పాటలు పెట్టి రాజకీయ ద్వేషాలను, మత విద్వేషాలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం చేస్తే ఖచ్చితంగా శిక్ష అనుభవిస్తారని అన్నారు. పోలీస్ నిబంధనలను అతిక్రమించితే నిర్వాహకులపై కేసులో నమోదు చేస్తామని అన్నారు. పట్టణ, మండల ప్రజలు లకు కనిగిరి సర్కిల్ పరిధిలోని పోలీసులు 24 గంటలు అందుబాటులో ఉంటారని ఏ. గ్రామంలోనైనా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన, ఎవరైనా ప్రేరేపించిన పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు.. రెండు మూడు రోజుల్లో విగ్రహ నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని ఎస్సై తెలిపారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక
ప్రకాశం



## ప్రభుత్వ సర్వీసులో చేరిన వారు చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించాలి

**జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 21)

ప్రభుత్వ సర్వీసులో చేరిన వారు చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా చెప్పారు. కారుణ్య, ప్రత్యేక నియామక కోటాలో ఉద్యోగం (తరువాయి 4లో...)

# జిల్లాలో వరద పరిస్థితులను పరిశీలించిన కలెక్టర్

**వరద విపత్తును ఎదుర్కోవాటానికి జిల్లా అధికార యంత్రాగం సిద్ధంగా ఉంది**

**రైతులు అధైర్య పడవద్దు..నష్టపోయిన రైతులను ప్రభుత్వం అండగా ఉంటుంది**

**రైతులకు అవసరమైన చోట మళ్ళీ విత్తనాలు పంపిణీ**

**సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను ప్రజలు నమ్మొద్దు**




(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, ఆగస్టు 21)

కృష్ణానది వరదల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించేందుకు బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి గురువారం కొల్లూరు మండలంలోని లంక గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రైతులు, గ్రామస్తులతో సమావేశమై పంటల నష్టం గురించి అడిగి తెలుసుకున్నారు. వరదల వల్ల పంటలు దెబ్బతిన్నాయని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ, అధికారులు వెంటనే పంట నష్టం అంచనాలను సిద్ధం చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు? పర్యటనలో భాగంగా పోతుర్లంక డ్రెయిన్‌ను పరిశీలించిన కలెక్టర్, కాలువల రాకపోకలను నియంత్రించాలని సూచించారు. దోనెపూడి అగ్రికల్చర్ సొసైటీలో రైతులతో సమావేశం నిర్వహించి వారికి భరోసా ఇచ్చారు. పెసర్లంక అరవింద వారధి వద్ద వరద ఉద్ధృతిని పరిశీలించి, చిలుమూరులంక గ్రామంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం కృష్ణా బ్యారేజీ నుంచి ఐదు లక్షల 13 వేల క్యూసెక్కుల నీరు విడుదల అవుతోందని ఇంత కన్న అత్యధికంగా వస్తే జిల్లాలో వరద ముప్పు మొదట చిలుమూరులంక గ్రామమేనని కలెక్టర్ వివరించారు. అధిక వరద వస్తే ఈ గ్రామంలోకి నీరు చేరే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు. కొల్లూరు, భట్టిప్రోలు, రేపల్లె మండలలో 22 లంక గ్రామాలు వరద ముంపునకు గురియ్యే అవకాశం ఉందని తెలిపారు. ప్రకాశం బ్యారేజీ నుంచి ఏడు లక్షల క్యూసెక్కుల నీరు విడుదల అయితే ఇళ్లలోకి నీరు చేరే ప్రమాదం ఉందని చెప్పారు. లంక గ్రామాల్లో ప్రతి నివాస ప్రాంతానికి 25 మంది సచివాలయ సిబ్బంది, ఇద్దరు మండల అధికారులను నియమించామని, రహదారులపై వరద నీరు ప్రవహించే చోట 24 గంటలు పోలీసులు, రెవెన్యూ సిబ్బంది కాపలా కాస్తున్నారని కలెక్టర్ తెలిపారు. గ్రామాల్లో డప్పు చాటింపు ద్వారా ప్రతి ఇంటిని వారిని అప్రమత్తం చేస్తున్నామని అన్నారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మవద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. గత వరదల అనుభవంతో జిల్లా యంత్రాంగం పూర్తిగా అప్రమత్తంగా ఉందని ఆయన చెప్పారు. లంక గ్రామాల్లో ఒక నెల ముందుగానే నిత్యావసర సరుకులు పంపిణీ చేశామని, వృద్ధులు, మంచం పట్టిన రోగులు, దీర్ఘకాలిక రోగుల వివరాలు సేకరించామని తెలిపారు. ఇప్పటివరకు ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని ఆయన స్పష్టం చేశారు. పంట నష్టపోయిన రైతులకు డిజాస్టర్ మేనేజ్‌మెంట్ జీవో ప్రకారం పరిహారం అందిస్తామని, అవసరమైన చోట విత్తనాలను మళ్లీ పంపిణీ చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. రెండో హెచ్చరిక విడదాల అయితే వరద విపత్తు ఎదుర్కోవడానికి అన్ని రకాలుగా జిల్లా అధికార యంత్రాగం సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు.

# విద్యార్థుల ఆరోగ్యం పై మరింత దృష్టి సారించాలి

**జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా**



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 21)

సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యాలయాలు, హాస్టళ్ళలో ఉంటున్న విద్యార్థులకు మంచి విద్య, భోజనం, వసతితోపాటు వారి ఆరోగ్యంపైనా మరింత దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. గురువారం వివిధ సంక్షేమ శాఖల ఉన్నతాధికారులతో తన క్యాంపు కార్యాలయంలో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రెసిడెన్షియల్ విద్యాలయాలతో పాటు హాస్టళ్లలో పనిచేస్తున్న సిబ్బంది వివరాలు-ఖాళీలు, మౌలిక సదుపాయాలు, సొంత-అద్దె భవనాలు, వాటిని ఉన్నతాధికారులు తనిఖీ చేస్తున్న తీరు,



విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న విధానం, ఆహార నాణ్యత, మెనూ అమలు - సమస్యలు, తదితర వివరాలపై కలెక్టర్ చర్చించారు. సంబంధిత శాఖల ఉన్నతాధికారులు హాస్టళ్ళను తనిఖీ చేసిన వివరాలను ప్రతి వారం తనకు నివేదించాలని ఆమె ఆదేశించారు. ఆయా హాస్టళ్ళను నియోజక వర్గాల స్పెషల్ ఆఫీసర్లకు ట్యాగ్ చేస్తే వారు కూడా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని చెప్పారు. ఆరోగ్య సమస్యలను విద్యార్థులు ప్రస్తావించినప్పుడు తేలికగా తీసుకోకుండా నిబంధనల ప్రకారం వారికి వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు. అవాంఛనీయ సంఘటనలు జరిగితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హెచ్చరించారు. హాస్టళ్ళ స్థాయిలోనే పరిష్కారం అయ్యే సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తే ఊరుకోనని చెప్పారు. హాస్టళ్ళలో పారిశుద్ధ్యము, ప్లాంటేషన్, వర్షపు నీటిని భూమిలోకి ఇంకింపచేసేలా నిర్మాణాలపై దృష్టి పెట్టాలన్నారు. ఈ విషయంలో సంబంధిత ఇతర శాఖలతో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. పదో తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ గైడ్లు త్వరగా వచ్చేలా తాను చూస్తానని, లెక్కలు, సైన్స్ పాఠ్యాంశాలను బోధించేందుకు టూటర్లను కూడా పూర్తిస్థాయిలో నిర్మించుకోవాలని అధికారులకు ఆమె చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, బీసీ సంక్షేమ అధికారి నిర్మల జ్యోతి, గిరిజన సంక్షేమ అధికారి వరలక్ష్మి, దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు సువార్త, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల జిల్లా సమన్వయ అధికారి జయ, కేజీబీవీ జిసిడిఓ హేమలత, ఆయా శాఖల నియోజకవర్గ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యంగా ఉండే వారికి ఉద్యోగం ఎందుకు?

**కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా**



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 21)

డిపార్ట్మెంట్ తరఫున చేయవలసిన కనీస విధుల నిర్వహణలోనూ నిర్లక్ష్యంగా ఉండే వారికి ఉద్యోగం ఎందుకు?... పద్ధతి మార్చుకోకపోతే టెర్మినేట్ చేస్తాను "... అని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా హెచ్చరించారు. ఐసిడిఎస్ అధికారులతో గురువారం తన క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. డిపార్ట్మెంట్ తరఫున అందిస్తున్న సేవలు, సిబ్బంది - ఖాళీలు, ఎంతమంది చిన్నారులు అంగన్వాడీ కేంద్రాల్లో పేర్లు నమోదు చేయించుకున్నారు, వాటిని నిర్వహిస్తున్న భవనాలు ( సొంత - అద్దె ), తదితర వివరాలపై కలెక్టర్ చర్చించారు. ఐసిడిఎస్ పిడి సువర్ణ ఆయా వివరాలను కలెక్టరుకు వివరించారు. ప్రతి అంగన్వాడి కేంద్రంలో 12 రకాల రిజిస్టర్లు ఉంటాయని, పిల్లల హాజరు, ఎత్తు, బరువు, గర్భిణులకు, బాలింతలకు పోషకాహారం పంపిణీ, వాక్సినేషన్, సెక్టార్ మీటింగ్స్ నిర్వహణ తదితర వివరాలను ఆ రికార్డులలో నమోదు చేస్తారని చెప్పారు. ప్రత్యేకంగా ప్రభుత్వం రూపొందించిన మొబైల్ యాప్ లలోనూ వీటిని పొందుపరచాల్సి ఉంటుందన్నారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ పిల్లల ఎత్తు, బరువుకు సంబంధించిన వాస్తవ వివరాలను కాకుండా, ఊహాజనిత వివరాలను కొందరు నమోదు చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని అన్నారు. డిపార్ట్మెంట్ తరఫున చేయాల్సిన కనీస విధుల్లోనూ నిర్లక్ష్యం వహిస్తే సహించబోనని హెచ్చరించారు. సూపర్వైజర్లు, సిడిపివోలు ఈ విషయాలను సమగ్రంగా పర్యవేక్షించేలా చర్యలు (తరువాయి 4లో...)



# వివాదస్పద ప్రాంతాల్లో గణేష్ ఉత్సవాలకు అనుమతి లేదు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 21)

వివాదస్పద ప్రాంతాల్లో గణేష్ ఉత్సవాలకు సమగ్ర విచారణ జరిపిన ఎలాంటి సమస్యలు లేవని భావిస్తేనే తాము అనుమతులు ఇస్తామని లేట పక్షంలో ఎలాంటి అనుమతులు ఇచ్చేది తేలదని పొదిలి సిఐ టి వెంకటేశ్వర్లు, ఎస్ఐ వి వేమన స్పష్టం చేశారు. గురువారం సాయంత్రం స్థానిక సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తీసుకోవాల్సిన చర్యల పై వివరించారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా గ్రామాలు, పట్టణంలో మండపాలు ఏర్పాటు చేసేవారు తప్పనిసరిగా సీసీ కెమెరాలు బిగించుకోవాలని సూచించారు. విగ్రహాలు పెట్టి మండపాలు ఏర్పాటు చేసేవారు తప్పనిసరిగా ఐదుగురు సభ్యులతో ఒక కమిటీ ఏర్పాటు చేసుకొని ప్రభుత్వ అనుమతి తీసుకోవాలన్నారు. గ్రామాలలో నాయకత్వం చేసేవారికి, బాధ్యతగా ఉత్సవం నిర్వహించుకునేందుకు మాత్రమే అనుమతి ఇస్తామన్నారు. ప్రతి విగ్రహ కమిటీ ఎంత సైజు విగ్రహాన్ని పెడతారు, ఎన్ని రోజులు నిర్వహిస్తారు, ఎప్పుడు, ఎక్కడ నిమజ్జనం చేస్తారు వంటి సమగ్ర విషయాలతో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. రాత్రి వేళల్లో పక్కాగా కాపలా ఉండే విధంగా ఒక వ్యక్తిని కేటాయించుకోవాలని, వారి వివరాలు కూడా పోలీసులకు అంద చేయాలన్నారు. మండపాలలో విద్యుత్ వ్యవస్థ సక్రమంగా లేకపోయినా ప్రమాదం జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. నిమజ్జనం సందర్భంగా నిర్దేశిత ప్రదేశాల్లో ఎటువంటి వివాదాస్పద డాన్సులు చేయడం, బాణసంచా కాల్చడం, లౌడ్ స్పీకర్లు ఏర్పాటు చేయకూడదు అన్నారు. ఇటీవల కాలంలో మండపాల వద్ద మద్యం సంస్కృతి పెరిగిందని, తాగి ఊగితే ఊరుకునేది లేదన్నారు. మండపాలు ప్రదర్శనలో భక్తి పాటలు తప్ప రాజకీయ, ఇతర పాటలు పెట్టడం నిషేధం అన్నారు. ముఖ్యంగా పొదిలి పట్టణంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా విగ్రహాల ఏర్పాటు, నిమజ్జన కార్యక్రమాలు సాగేలా చూడాలని సూచించారు. సమాజంలో అందరినీ (తరువాయి 4లో...)

**గణేష్ ఉత్సవ మండపాల వద్ద సిసి కెమెరాలు తప్పనిసరి**

**ఆన్‌లైన్ ద్వారానే అనుమతులు**

**మీడియా సమావేశంలో పొదిలి సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ వేమన**



# జిల్లాలో వరద పరిస్థితులను పరిశీలించిన కలెక్టర్

కొల్లూరు మండల పర్యటనలో కలెక్టర్ ఆగ్రహం

కొల్లూరు మండలంలోని చిలుమూరులంక గ్రామాన్ని సందర్శించిన కలెక్టర్ జె. వెంకట మురళి అక్కడి యానాది కుటుంబాల జీవన పరిస్థితులను తెలుసుకున్నారు. రేషన్ కార్డులు, జాబ్ కార్డులు, పక్క ఇళ్ళు లేవని వారు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై కలెక్టర్ మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడివో కె. నరసింహారావు పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆధార్ లేని కుటుంబాలకు వెంటనే ఆధార్‌తో పాటు రేషన్, జాబ్ కార్డులు ఇవ్వాలి. పక్క ఇళ్ళు కల్పించాలి. మూడు యానాది కుటుంబాలను పి4 ప్రోగ్రాంలో తహసీల్దార్ దత్తతకు తీసుకోవాలని ఆదేశించారు. కనీస సౌకర్యాలు కల్పించడంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని ఆయన స్పష్టం చేశారు. కలెక్టర్ పర్యటనలో ఇంచార్జి జేసీ జి గంగాధర్ గౌడ్, జిల్లా వ్యవసాయ అధికారి సుబ్రహ్మణ్యం, రేపల్లె ఆర్డివో రామలక్ష్మి, కొల్లూరు మండల ఎమ్మార్వో, ఎంపిడివో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.







# దళిత నాయకుల పై 16 ఏళ్ల నాటి పోలీస్ కేసు కొట్టివేత



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 21)

దళిత నాయకులు పై 16 ఏళ్ల నాటి పోలీస్ కేసు కొట్టివేత దళిత నాయకులు నీలం నాగేంద్రరావు, నూక తోటి బాబురావు, బ్రహ్మయ్య మాదిగ, మోహన్ కుమార్, ధర్మ పలనాటి శ్రీరాములు, అంచె పోగు ముత్తయ్యల పై 2009వ సంవత్సరంలో ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసును బుధవారం న్యాయస్థానం కొట్టి వేసింది. 2009సంవత్సరములలో ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలోని మద్దిరాలపాడు గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని అగ్రకులస్తులు పడగొట్టారు. ఈ విషయంపై చీరాల హైవేపై దళిత నాయకులు రాస్తారోకో నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన అగ్రకుల నిందితులపై అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని, ఆందోళన చేశారు దీనితో వందలాది వాహనాలు ఒంగోలు చీరాల హైవేపై నిలిచిపోయాయి. ఈ సంఘటనతో ఒంగోలు తాలూకా పోలీసులు ఒంగోలు తాలూకా సీఐ లక్ష్మణ్ తన సిబ్బందితో వచ్చి ఆందోళనకారులతో చర్చించారు. దళిత నాయకుల డిమాండ్ మేరకు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయించారు. అప్పటి జిల్లా కలెక్టర్ స్పందించి డిఆర్ఓ మేకా రవీంద్ర బాబును పంపించారు. దళిత నాయకులతో చర్చలు జరిపారు అంబేద్కర్ విగ్రహాన్ని అదే స్థానంలో ప్రతిష్టిస్తామని హామీ ఇచ్చారు. తర్వాత కాలంలో మద్దిరాలపాడు నెప్పల సుబ్బారాయుడు ఎస్సీ కాలనీ వద్ద తిరిగి అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించారు. అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసమైన స్థానంలో ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో 2009వ సంవత్సరంలో అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన వారిని అరెస్టు చేయాలనే డిమాండ్లతో రాస్తారోకో చేసిన దళిత నాయకులపై ఒంగోలు తాలూకా పోలీసు వారు కేసు నమోదు చేశారు. గత 16 సంవత్సరాలుగా వాయిదా పడుతూ వస్తున్న ఈ కేసు ఈరోజు విచారణ జరిపి మూడవ అదనపు మ్యాజిస్ట్రేట్ నవ్యశ్రీ పోలీసు వారు పెట్టిన కేసును కొట్టివేశారు. ఈ కేసులో దళిత నాయకులు తరపున సీనియర్ న్యాయవాది పిట్టల లక్ష్మయ్య, నాగేశ్వరరావు వాదించారు.

# ప్రభుత్వ సర్వీసులో చేరిన వారు చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించాలి



పొందిన ముగ్గురికి గురువారం ఆమె నియామక పత్రాలను ఇచ్చారు. వీరిలో ఇద్దరు రెవెన్యూ డిపార్ట్మెంట్లో, మరొకరు దివ్యాగుల సంక్షేమ శాఖలో విధులు నిర్వహిస్తారు. విధుల నిర్వహణలో నైపుణ్యం పెంచుకొని ఉన్నత స్థానానికి చేరుకునేలా పనిచేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు సువార్త, కలెక్టరేట్ పరిపాలన అధికారి రవికుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యంగా ఉండే వారికి ఉద్యోగం ఎందుకు?

తీసుకోవాలని పి.డి.ని కలెక్టర్ ఆదేశించారు. అప్పటికీ అంగన్వాడి కేంద్రాల్లోని సిబ్బంది పనితీరులో మార్పు రాకపోతే నిబంధనల ప్రకారం నోటీసులు ఇచ్చి విధుల్లో నుంచి తొలగిస్తానని చెప్పారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పనిచేసే వివిధ విభాగాలను సమన్వయపరుస్తూ పరిస్థితిని సరిచేసేందుకు చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో ఏమైనా సమస్యలు ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలని పి.డి.ని ఆమె ఆదేశించారు. ఈ సమావేశంలో డిసిపిఓ దినేష్ కుమార్, సిడిపివోలు పాల్గొన్నారు.

# వివాదస్పద ప్రాంతాల్లో గణేష్ ఉత్సవాలకు అనుమతి లేదు

గౌరవించేలా కుల, మత, పార్టీలకు అతీతంగా పండగ చేసుకోవడానికి మాత్రమే అనుమతి ఇస్తామన్నారు. ఎస్ఐ వి వేమన మాట్లాడుతూ ఉత్సవాల పేరుతో అనుమతులు తీసుకొని విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా పార్టీల ప్రచారం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్ఐ వి వేమన, వివిధ గ్రామాల ప్రజలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# మదమంచిపాడు గుడి అభివృద్ధికి కృషి చేయాలి

## ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవి



(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఆగస్టు 21)

ఎంతో మహిమాన్వితమైన మదమంచి పాడు శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధికి కమిటీ సభ్యులు కృషి చేయాలని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు కోరారు. దేవాలయ అభివృద్ధి నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం గురువారం ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు పాల్గొని ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ సుబ్బారావు, పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తుల కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా పిలవబడుతున్న శ్రీ మదమంచిపాటి వీరాంజనేయ స్వామి ఎన్నో మహిమలు కలవారని, అటువంటి దేవాలయ పాలకవర్గ సభ్యులుగా పనిచేయడం మీ అదృష్టమని అన్నారు. శనివారం మంగళవారం దేవాలయం వద్దకు బస్సు సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. ప్రత్యేక స్వామి వారి తిరణాల మహోత్సవం వైభవంగా నిర్వహించడంతోపాటు కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. దేవాలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జి డి సి సి బి చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు నాయకులు తదితరులు పాల్గొన్నారు.







# వినాయక చవితి మండపాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

కమిటీ వారిదే పూర్తి బాధ్యత

ఎలాంటి గొడవలు లేకుండా పండగ పర్వదినాన్ని జరుపుకోవాలి

నియమ, నిబంధనలను ఉల్లంఘిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవు

ఎస్ఐ టి రమేష్ బాబు




(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, ఆగస్టు 21)

వినాయక చవితి పర్వదినం సందర్భంగా మండపాలు ఏర్పాటు చేసుకునే నిర్వాహకులు తప్పనిసరిగా సంబంధిత శాఖల నుంచి అనుమతులు తీసుకోవాలని మర్రిపూడి ఎస్ఐ టి. రమేష్ బాబు సూచించారు. ఈ సందర్భంగా గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, మండపాల ఏర్పాటులో పాటించవలసిన నియమావళిని వివరించారు. గ్రామాల్లో విగ్రహాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని పేర్కొన్నారు. తొలుత తప్పనిసరిగా సంబంధిత శాఖల అనుమతి తీసుకోవాలని అన్నారు. రాత్రి సమయంలో మండపం వద్ద నిర్వాహకులు బస చేస్తూ, పర్యవేక్షణ చేయాలని ఉదయం 9 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే పూజల కోసం మైకులు వినియోగించాలని స్పష్టం చేశారు. అలాగే నిమజ్జనం సమయంలో అనుమతి ఉన్న దారిలోనే నిమజ్జన యాత్రలు జరుపుకోవాలని ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిర్వాహకులు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

# వినాయక చవితి ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి

## జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్
## గణేష్ ఉత్సవాల సందర్భంగా విగ్రహాల ఏర్పాటుకు ఆన్లైన్ ద్వారా తప్పనిసరిగా అనుమతి పొందాలి




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 21)

ఈ నెల 27వ తేదీ నుండి ప్రారంభమయ్యే వినాయక చవితి వేడుకల నేపథ్యంలో భక్తులు పాటించాల్సిన నియమ నిబంధనలు, తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలపై జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ పలు సూచనలు తెలిపారు. వినాయక చవితి వేడుకలలో భాగంగా పందిళ్లు, మండపాలు ఏర్పాటు చేయాలనుకునే వారు తప్పనిసరిగా పోలీసుల నుంచి అనుమతి తీసుకోవాలన్నారు. వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయక మంటపం ఏర్పాటు చేయు ప్రజల కోసం పోలీస్ శాఖ ప్రత్యేకంగా సింగిల్ విండో సిస్టం ద్వారా గణేష్ ఉత్సవాలకు అనుమతులను పొందే విధానం గణేష్ఉత్సవ్.నెట్ అనే వెబ్సైట్ నందు గణేష్ మంటపం ఏర్పాటు చేయదలచిన కమిటి సభ్యుల వివరాలు, మంటపం ఏర్పాటు చేయు ప్రదేశం, ఏ పోలీసు స్టేషన్ పరిధిలోకి వస్తుంది, విగ్రహం ఎత్తు, మంటపం ఎత్తు, విగ్రహ ప్రతిష్ఠ ఏ రోజు జరుగుతుంది, నిమజ్జనం ఎక్కడ ఏ సమయంలో చేస్తారు, ఏ వాహనం ద్వారా నిమజ్జనం చేస్తారు వంటి వివరాలను నమోదు చేసి దరఖాస్తు చేసుకోవాలి. ఈ అనుమతులు పొందడానికి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు. ఆన్ లైన్ లో దరఖాస్తు సంబంధిత పోలీసు స్టేషన్ ఎస్.హెచ్.ఓకి సమర్పించారు. ఎస్హెచ్వో తనిఖీ చేసి ఏర్పాటు సురక్షితంగా, నిబంధనలకు అనుగుణంగా ఉన్నట్లుగా తేలితే, కోడ్ కలిగిన నిరభ్యంతర పత్రాన్ని జారీ చేస్తారు. ఈ పత్రాన్ని ప్రింట్ చేసి గణేష్ మంటపంలో ఉంచాలి. గణేష్ ఉత్సవాలు నిర్వహించే కమిటీ నిర్వాహకులు గణేష్ఉత్సవ్.నెట్ వెబ్సైట్ సేవలు వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. వినాయక ఉత్సవాలను శాంతియుతంగా, భద్రతా పరమైన నియమ నిబంధనలు పాటిస్తూ జరుపుకోవాలని, పబ్లిక్ ప్రదేశాలలో అనుమతి లేకుండా వినాయక మండపాలు, పందిళ్లు ఏర్పాటు చేయవద్దని, సింగిల్ విండో విధానం ద్వారా సులభంగా అనుమతులు పొందాలని జిల్లా ఎస్పీ ప్రజలకు తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి గణేశులను మాత్రమే ప్రతిష్ఠించాలన్నారు. వినాయక చవితి వేడుకల సందర్భంగా పాటించాల్సిన నియమ నిబంధనలు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు పాటించాలన్నారు. గణేష్"విగ్రహ ప్రతిష్ఠ, పందిళ్ళు, మండపాలు ఏర్పాటు చేసుకోవడానికి ముందస్తుగా ఒక కమిటీని ఏర్పాటుచేసి, ఆ కమిటీదే అన్ని బాధ్యతలని స్పష్టంగా గుర్తించాలన్నారు. పంచాయతీ, మున్సిపాలిటీ, నగరపాలక సంస్థ లేదా ప్రయివేట్ స్థలాలలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనుకుంటే సంబంధిత స్థల యజమాని లేదా సంబంధిత విభాగపు అధికారుల అనుమతి తప్పనిసరి అన్నారు. ఫైర్, విద్యుత్ శాఖల విభాగాలు సూచించిన నియమ, నిబంధనలకు అనుగుణంగా పందిళ్ళు, మంటపాలు వద్ద అగ్ని ప్రమాదాలు తలెత్తకుండా నివారించడానికి మండంలో తగినంత ఇసుక, నీళ్ళ, ఫైర్ ఎక్స్టింగ్విషర్లు (అగ్ని మాపక పరికరాలు) ఉండాలన్నారు. పందిళ్లు లేదా మండపాలలో అగ్నిప్రమాదాలు సంభవించకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా విద్యుత్ వైర్లు , ప్రకాశవంతమైన లైట్ల వినియోగంలో అప్రమత్తంగా ఉండాలి. ఎలక్ట్రిక్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా, వైరింగ్ను నిపుణుల ద్వారా సురక్షితంగా చేయించుకోవాలన్నారు. వినాయక చవితి మండపాల వద్ద అధిక శబ్ద కాలుష్యాన్ని కలిగించే స్పీకర్లు వినియోగించకూడదు. స్పీకర్లు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకే వినియోగించాలన్నారు. మైకు లో ఎవరైనా కించపరిచే విధంగా వాక్యాలు చేయటం గాని, రెచ్చగొట్టి ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా ప్రచారం చేయరాదన్నారు. విద్యాసంస్థలు, ఆసుపత్రులు, దేవాలయాలు, చర్చిలు, మసీదులు (ప్రత్యేక స్థలాల వద్ద), పోలీస్ స్టేషన్లు లేదా ఇతర ప్రభుత్వ కార్యాలయాల వద్ద మైక్ ద్వారా ఎటువంటి ప్రచారమూ చేయరాదన్నారు. రాత్రి వేళలలో మండపాల వద్ద నిర్వహణ కమిటీ ప్రతినిధులు విధిగా కాపలా ఉండాలి. భద్రతా దృష్టితో, ప్రతి మండపం తమకు తగిన భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలి. రాత్రి సమయాలలో పందిళ్లు, మంటపాలలో విలువైన వస్తువులు ఉంచకూడదు. ఉత్సవాలు జరుగుతున్న ప్రదేశంలో కమిటీ సభ్యులు ఎప్పుడూ అందుబాటులో ఉండాలి. భద్రతా పరిరక్షణ కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి. వినాయక పందిళ్లు లేదా విగ్రహాలను రోడ్డుపైన ఏర్పాటు చేయరాదు. బ్యానర్లు లేదా ఫ్లెక్సీలు రాకపోకలకు అంతరాయంగా రోడ్లపై ఉంచకూడదు. వినాయక చవితి ఉత్సవాల సమయంలో బాణసంచా వాడకూడదు. పందిళ్ల వద్ద మరియు ఊరేగింపు సమయంలో అనుచిత ప్రదర్శనలు, అసభ్య నృత్యాలు జరగకుండా ఉండే విధంగా ఉత్సవ నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి మరియు బాధ్యత వహించాలి. ఊరేగింపు సమయంలో పోలీసుల అనుమతి లేకుండా వేషధారణలు, ఎక్కువ శబ్ధము వచ్చే వాయిద్యాలు అనగా డి.జే., తదితరాలకు అనుమతి ఉండదు. నిమజ్జన ఊరేగింపుకు అనుమతించిన సమయం, నిమజ్జనకు కేటాయించిన ప్రదేశం, అలాగే ఊరేగింపుకు కేటాయించిన మార్గాలలో నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి. ఊరేగింపు సమయంలో ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా, రద్దీ తగ్గించేందుకు మరియు భద్రత కోసం తగినంత మంది కమిటీ సభ్యులు, ఉత్సవ నిర్వాహకులు ఏర్పాటు చేసుకోవాలి. వినాయక చవితి పర్వదినం, ఉత్సవాల నేపథ్యంలో జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ గారు పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గణేష్ ప్రతిమలు ఏర్పాటు చేసిన మంటపాలు, ఇతర ప్రదేశాల్లో భద్రతాపరమైన జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని ఆదేశించారు. నిమజ్జనం జరిగే ప్రదేశాలు, సంబంధిత ప్రాంతాల్లో కరెంట్ సౌకర్యం, గజ ఈతగాళ్లు, వైద్య సిబ్బంది, మంటలను ఆర్పే వస్తువులు తదితరాలను సిద్ధం చేసుకోవడానికి రెవెన్యూ, పంచాయతీ, మున్సిపాలిటీ విభాగాలతో సమన్వయం చేసుకుని ఎలాంటి ఇబ్బంది కలగకుండా వేడుకలు ప్రశాంతంగా ముగిసేలా ముందస్తు చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# ముప్పాళ్ళ పిఏసిఎస్ అధ్యక్షునిగా రమణయ్య









(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఆగస్టు 21)

ముప్పాళ్ళ ప్రాథమిక వ్యవసాయ సంఘం చైర్మన్ గా మంగపతి వారి పాలెం కు చెందిన మన్నెం రమణయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనతో పాటుగా డైరెక్టర్లుగా పాత సింగరబొట్లపాలెం కు చెందిన చల్లా శ్రీనివాసరెడ్డి, ముప్పాళ్లకు చెందిన దేవరపల్లి వెంకటరామిరెడ్డి కూడా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రమణయ్య మాట్లాడుతూ సహకార సంఘం అభివృద్ధికితమ వంతుకి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు, మాజీ అధ్యక్షుడు మండవ ప్రసాద్, మండల టిడిపి నాయకులు కర్ణ కోటిరెడ్డి,గుమ్మల్ల వెంకట్రావు, మాజీ సర్పంచ్ పల్లపోతు ప్రసాద్, మండవ మురళీమోహన్, వెలగపూడి శ్రీనివాసరావు, ఉన్నం శ్రీనివాసరావు, రాఘవరెడ్డి, రమణారెడ్డి, మాధవరెడ్డి, పాతూరు కోటయ్య, జరుగుమల్లి టిడిపి అధ్యక్షుడు రవీంద్ర, కొణిజేటి రవికుమార్, మహేంద్ర నాయుడు, మల్లికార్జున, దాసరి కృష్ణారావు, ఉన్నం కొండలరావు, బ్రహ్మయ్య, సన్నమూరి నరసింహ అనుమోలు సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# డిజెఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో వినాయకస్వామి పర్యావరణ పోస్టర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 21)

ఒంగోలు నగరంలోని రవి ప్రియా మాల్ నందు డీజేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భళా గణేష్ పేరుతో వినాయకస్వామి పర్యావరణ ప్రతిమల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు, సతీమణి నాగ సత్యలతలు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు వివరాలు తెలియజేస్తూ రెండు విభాగాలుగా విభజిస్తూ మొదటి విభాగంలో 10 సంవత్సరాలు నుండి 15 సంవత్సరాలు మధ్యవస్తువారు, రెండవ విభాగంలో 16 సంవత్సరాలు నుండి 25 సంవత్సరాలు వరకు పాల్గొన్నవచ్చు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి 10,000 రూపాయలు, రెండవ బహుమతి -5,000 రూపాయలు, మూడవ బహుమతి రూ.2,000 రూపాయలు, ముగ్గురుకి ప్రోత్సాహక బహుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆవిష్కరణలో ట్రస్ట్ సభ్యులు నిడమానూరి పావని, బెజవాడ మురళీకృష్ణ, కుర్ర అయ్యప్ప, తదితరులు పాల్గొన్నారు. ఈ పోటీలు 24వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు స్థానిక రవిప్రియ షాపింగ్‌మాల్‌లో జరుగుతుందన్నారు. కావున ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్, పూర్తి వివరాల కోసం 9177582347, 9059603597లను సంప్రదించాలన్నారు. మట్టి గణపతిని తయారు చేయడానికి కావాల్సిన మట్టి, వస్తువులు ఎవరికి వారే తెచ్చుకోవాలన్నారు.

# 90 శాతం హామీలు నెరవేర్చాం


## బాబు పాలనలోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం
## పుల్లలచెరువు మండల అభివృద్ధికి కట్టుబడి ఉన్నా
## యర్రగొండపాలెం టిటిడి ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు

(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు ,ఆగస్టు 21)





మండలంలోని మానేపల్లి గ్రామంలో ముటుకుల సొసైటీ చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఐటివరం గ్రామం నుండి మానేపల్లి సొసైటీ కార్యాలయం వరకు ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించగా, గ్రామ నాయకులు, కార్యకర్తలు పూలమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన సభలో చైర్మన్ పావులూరి యోగేశ్వరరావు, డైరెక్టర్లు కొటారి అచ్చయ్య, గద్దె వెంకటేశ్వర్లు ప్రమాణ స్వీకారం చేశారు.నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ చంద్రబాబు మొదటిసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచే గ్రామాల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పని చేశారనీ గుర్తుచేశారు. పేద విద్యార్థులకు విద్యను అందించేందుకు రెండు లక్షలకు పైగా ఉపాధ్యాయులను నియమించారని, దళితవాడల్లో పాఠశాలలు, సిమెంట్ రోడ్ల నిర్మాణం ఆయన హయాంలోనే జరిగిందని వివరించారు.జన్మభూమి కార్యక్రమం ద్వారా విదేశాల్లో ఉన్న తెలుగు ప్రజలను ఆకర్షించి, రాష్ట్రంలో విస్తృతంగా రోడ్ల నిర్మాణం జరిగిందని అన్నారు. 25 సంవత్సరాల తర్వాత ముటుకుల సొసైటీ అధ్యక్ష పదవి టిడిపి కైవసం చేసుకోవడం ఇది ఒక చరిత్రని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధి ప్రజలకు కావలసిన సంక్షేమం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉంటేనే ముందుకు పోతూ వస్తుందని ఈ సంగతి అందరు గ్రహించాలని ఆయన అన్నారు.



# పోతినేని బుచ్చయ్య చౌదరిని పరామర్శించిన ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 21)

పెద్దకొత్తపల్లి మాజీ సర్పంచ్ పోతినేని బుచ్చయ్య చౌదరి ఆరోగ్యం బాగలేక ఒంగోలు కిమ్స్ ఆస్పత్రిలో ట్రీట్మెంట్ పొందుతున్నడంతో కిమ్స్ హాస్పటల్లో పరామర్శించిన సంతనూతలపాడు ఎమ్మెల్యే బి యన్ విజయ్ కుమార్, ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు ఎమ్మెల్యే వెంట మద్దిపాడు మండల తెలుగు యువత మాజీ అధ్యక్షులు పోతినేని శ్రీనివాసరావు ఉన్నారు. ఎమ్మెల్యేతో రాయపాటి శ్రీనివాసరావు, కంకణాల గోపి, తాతినేని రాము, కొనిజెటి ధనుష్, పల్లపోతు సాయి చరణ్, తదితరులు పాల్గొన్నారు.

# నాదెండ్ల బ్రహ్మం చౌదరిని కలిసిన కమ్మవారి సేవా సమాఖ్య ట్రస్ట్ చైర్మన్ మండవ మురళీకృష్ణ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 21)



ఇటీవల ఆంధ్రప్రదేశ్ కమ్మ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన నాదెండ్ల బ్రహ్మం చౌదరిని ఆంధ్రప్రదేశ్ కమ్మవారి సేవా సమాఖ్య ట్రస్ట్ చైర్మన్ మండవ మురళీకృష్ణ మర్యాదపూర్వకంగా తాడేపల్లి లోని ఆయన కార్యాలయంలో కలిశారు. ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం, 1కే డోనార్స్ క్లబ్ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను మురళీకృష్ణ తెలిపారు. బ్రహ్మం చౌదరి కార్యక్రమాలను తెలుసుకుని భవిష్యత్తు లో కలసి పనిచేద్దాం అన్నారు. ఈ నెల 24 వ తేదీ ఆదివారం ఒంగోలు బృందావన్ ఫంక్షన్ హాల్ లో జరిగే 1కే డోనార్స్ క్లబ్ సభ్యుల ఆత్మీయ సమావేశానికి మురళీకృష్ణ ఆహ్వానించారు. బ్రహ్మం చౌదరి పాల్గొంటారని తెలిపారు.

# అధికారులు త్వరగా పనులు పూర్తి చేయాలి

### జిల్లా విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 21)

ఒంగోలులోని విద్యుత్ భవన్లో ఏపీ సీపీడీసీఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ పి పుల్లారెడ్డి ప్రకాశం జిల్లా విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్ర, రాష్ట్రాల ముఖ్య పథకాలైన ఆర్డీఎస్ఎస్ , పీఎం సూర్య ఘర్ పురోగతి మీద , వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు, పరివర్తకాల పనితీరు, విద్యుత్ శాఖ మీద ప్రజల అభిప్రాయం, విద్యుత్ కలెక్షన్లు , బకాయిలు మీద సమీక్ష నిర్వహించారు. ఆర్డీఎస్ఎస్ పనులు వేగవంతం చేయాలని, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇచ్చే విషయంలో అధికారులు ఎవరూ నిర్లక్ష్యం వహించకుండా త్వరగా పనులు పూర్తి చేయాలని అలాగే జిల్లాలో సోలార్ రూఫ్ టాప్ కనెక్షన్లు అధికంగా ఏర్పాటు చేయడం కోసం ప్రతి ఒక విద్యుత్ అధికారికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించారు, అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్ అందరికీ అందించాలని దానికోసం ఫీడర్ పెట్రోలింగ్ చేసి లోపాలను సరి చేయాలని తద్వారా ప్రజలకు విద్యుత్ శాఖ పట్ల సాటిస్ఫాక్షన్ లెవెల్స్ పెరుగుతాయని తెలిపారు. ప్రజలకు స్మార్ట్ మీటర్లు పట్ల ఉన్న అపోహలను తొలగించాలని ప్రతి ఒక్కరికి స్మార్ట్ మీటర్ యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ మారుతున్న సమాజంలో స్మార్ట్ మీటర్ వల్ల కలిగే ఉపయోగాలను ప్రతి ఒక్కరికి తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీపీడీసీఎల్ డైరెక్టర్లు మురళీకృష్ణ యాదవ్, ఎస్ఈ వెంకటేశ్వర్లు , ఈఈలు, డిఈఈలు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# గణేష్ మండపాలు ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

### కొండపి ఎస్ఐ ప్రేమ్ కుమార్

(షణ్ముఖ వెలుగు, కొండపి, ఇన్‌ఛార్జి




కొండపి మండలం ప్రజలు వినాయక చవితి పండుగను పురస్కరించుకొని గ్రామంలో వినాయక విగ్రహాలు పెట్టి మండపాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. శాంతియుతంగా అందరి సహకారంతో జరగాలని పోలీసులు కోరుతున్నారు. గణేష్ మండపాలు ఏర్పాటు చేసుకునేవారు ముందుగా పోలీస్ శాఖ, రెవిన్యూ శాఖ, విద్యుత్ శాఖ అధికారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. మండపాలలో యంత్రాలను డీజే సౌండ్ సిస్టం రాత్రి 10 గంటల తరువాత వినియోగించరాదు. ట్రాఫిక్ కు ఆటంకం కలగకుండా మండపాలు ఏర్పాటు చేసుకోవాలి. మద్యం సేవించి పండుగల్లో పాల్గొన్నరాదు. ఆశాంతి కలిగించే నినాదాలు పాటలు ప్రవర్తన పూర్తిగా నిషేధం. నిమజ్జనం సమయంలో క్రమశిక్షణ పాటించి పోలీసులు సూచించిన మార్గాలని ఉపయోగించాలి. మండపాలనిర్వాహకులు సీసీ కెమెరా ను ఫైర్ ఎక్స్‌ంగ్విషర్ వంటి భద్రత చర్యలు చేపట్టాలి.ఏమైనా అనుమానస్పదంగా మండపంలో వ్యక్తులు వస్తువులు గమనించిన వెంట పోలీసులకు సమాచారం ఇవ్వాలి. వినాయక విగ్రహమును ఏర్పాటు చేసుకొనుటకు మండపం కమిటీ మెంబర్స్ పోలీస్ వారి పరిమిషన్ కొరకు పోలీస్ యాప్ లో నమోదు చేసుకున్నట్లయితే సరైన పత్రాలు ఉన్నట్లయితే అందులోనే పర్మిషన్ కూడా జారీ చేయడం జరుగుతుంది. వినాయక మండపా లు ఏర్పాటు చేసినవారు రాత్రి సమయంలో అక్కడ పరిస్థితులను పరిశీలిస్తూ ఉండవలెను.వినాయక మండపాలు ఏర్పాట్లు బలవంతపు చందాలు వసూలు చేయరాదు.అట్లు ఎవరైనా చేసిన యెడల పోలీస్ వారికి 112 కి చేసి తెలియపరచగలరు. వినాయక విగ్రహం ఊరేగింపు సమయంలో గానీ మండపాల వద్ద గాని బాణసంచా పేల్చడం చేయరాదు. ప్రజలందరూ పోలీసులు ఇచ్చే ఈ సూచనలు పాటించి గణేష్ పండుగను శాంతియుతంగా భక్తి పర్వంతో నిర్వహించుకోవాలని కొండపి ఎస్ఐ ప్రేమ్ కుమార్ తెలిపారు..................

# గిరిజనుల సమస్యలు పరిష్కరించేందుకు గ్రీవెన్స్

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఆగస్టు 21)


జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బాపట్ల జిల్లాలోని గిరిజనులందరూ వారి సమస్యలను అన్నింటిని పరిష్కరించుటకు ప్రతినెల నాలుగో శుక్రవారం రోజున ప్రత్యేకంగా గిరిజనులకు మాత్రమే నిర్వహించబడే గ్రీవెన్స్ ఆగస్టు 22వ తేదీ ఉదయం 10 గంటలకు బాపట్ల కలెక్టరేట్ లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక పిజిఆర్ఎస్ హాల్ నందు నిర్వహించబడునని తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని అందరు గిరిజనులు ఉపయోగించుకోవాల్సిందిగా తెలిపారు.

# పుస్తక పఠనంతోనే విజ్ఞానం

### పాఠ్య పుస్తకాలతో పాటు విద్యార్థులు ఇతర విజ్ఞానదాయకమైన పుస్తకాలు కూడా చదవాలి

### ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ పిలుపు

### విజయవంతంగా పుస్తక ప్రియుల పాదయాత్ర



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 21)

విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, విజ్ఞానాన్ని అందించే, సామాజిక స్పృహ కలిగించే ఇతర పుస్తకాల పట్టణం పై కూడా దృష్టి సారించాలని , అందుకు విద్యార్థులకు తమ వంతు సహకారం ఉపాధ్యాయులు అందజేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ కోరారు. ఒంగోలులోని పివిఆర్ గ్రౌండ్స్ ఆవరణములో గత ఏడు రోజులుగా నిర్వహిస్తున్న ఒంగోలు పుస్తక మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు విశాలాంధ్ర బుక్ హౌస్ మేనేజర్ మనోహర్ నాయుడు అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆలపాటి సురేష్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలకు పుస్తకం మంచి నేస్తమన్నారు. చదువు అనేది మంచి ఆలోచనలకు చిరునామా అన్నారు. తాను పివిఆర్ హైస్కూల్లోనే విద్యను అభ్యసించానని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. చిన్నప్పుడు చందమామ, వార పత్రికలు ముందుగా చదివేందుకు తన అక్కలతో కలిసి గొడవలు పడి మరీ చదివేవాడిని అన్నారు. ఈ ఎస్ గార్డెన్ రచించిన కోర్టులలో లాయర్ల క్రాస్ ఎగ్జామ్ కు సంబంధించిన పుస్తకాలను ఇంగ్లీషులో ఉన్నా అర్థం చేసుకుంటూ కష్టపడి చదివే వాడిని అని గుర్తు చేశారు. తాను పెద్ద చదువులు చదవనప్పటికీ, ఎక్కువగా పుస్తకాలు చదవడం ద్వారానే ఈ స్థాయికి ఎదిగినట్లు పేర్కొన్నారు. మాతృభాషకు తగిన ప్రాధాన్యత ఇస్తూ, ఇంగ్లీష్ కూడా నేర్చుకోవాలని పేర్కొన్నారు. గాజా యుద్ధంలో 20 వేలకు మందికి పైగా విద్యార్థులు కన్నుమూశానన్నారు. వీరుల ఎక్కువమంది తిండి కోసం బారులలో నిలబడి మృతి చెందిన వారే అన్నారు. అయితే అమెరికా ఈ మానవ హననం ఇంకా కొనసాగాలని కోరుతుంది అన్నారు. వీటి గురించి పూర్తిగా తెలుసుకోవాలంటే పుస్తకాలు చదవాలి అని పేర్కొన్నారు. ఆర్యులు భారతదేశానికి వలస వచ్చిన వారే అదే వాదన కొన్ని శతాబ్దాలుగా ఉందన్నారు. అయితే ఇటీవల కాలంలో హాజరు కూడా ఈ దేశానికి చెందిన వారే అనే కొత్త వాదన ముందుకు వచ్చిందన్నారు. దీని గురించి తెలియాలంటే పుస్తకాలు చదవాల్సిందే అన్నారు. ఇప్పటి కాలంలో విద్యార్థులు ఎంపీసీ, బైపీసీ లకే పరిమితమై ఇంజనీరింగ్, ఎంబిబిఎస్ ఉద్యోగాలకే పరిమితమై సామాజిక స్పృహ, ఆలోచన తీరు మాడిపోతుందన్నారు. వీరికి బాహ్య ప్రపంచం గురించి తెలియదన్నారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటుగా ఇతర పుస్తకాలు కూడా చదవాలని ఈ సందర్భంగా కోరారు. మరో ముఖ్య అతిథి మాజీ ఎమ్మెల్సీ విటపు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం విద్యాలయాల్లో కేవలం పాఠ్యపుస్తకాలముకే విద్యార్థులు పరిమితం కావాలంటూ, ఇతర వ్యాపకాలు ఉండకూడదు



అంటూ జీవో తీసుకురావడం దుర్మార్గమన్నారు. తాము చిన్నతనంలో విద్యాలయాల్లో గారడీలు చూసామని, కథలు చెప్పామని, చందమామ పుస్తకాలు చదివామని, పాఠ్య పుస్తకాలతో పాటు ఇతర పుస్తకాలు చదవడం వల్లనే తామునేడు ఈ స్థాయిలో అనర్గళం గా మాట్లాడగలుగుతున్నామని పేర్కొన్నారు. ప్రపంచంలోని అన్ని దేశాలు విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు ఇతర పుస్తకాలు చదవాలని నిబంధన ఉందన్నారు. ఇటీవల కాలంలో ప్రచార మాధ్యమాల ద్వారా మంచి పుస్తకాల పఠనంపై అవగాహన కల్పిస్తూ పుస్తకాల అమ్మకాలు విపరీతంగా పెరిగాయని పేర్కొన్నారు. ఈ సంస్కృతి మరింతగా పెరగాలన్నారు. అందుకు పుస్తక పఠనంపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఒక






ఉపాధ్యాయుడు అయినందువలన బుక్ ఫెస్టివల్ ర్యాలీ లో పాల్గొన్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవీ సుబ్బారావు మాట్లాడుతూ ఒంగోలులో పుస్తక మహోత్సవాన్ని ఏర్పాటు చేయడం ఆనందదాయకమన్నారు. పిల్లలకు పుస్తకాలను మరింత చేరువచేసి, మెరుగైన సమాజాన్ని నిర్మిద్దాం అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులు ఏ ఏ పుస్తకాలు కొనుగోలు చేయాలో అవగాహన కల్పించాలని కోరారు. విద్యాశాఖ విద్యార్థులను పుస్తక మహోత్సవానికి హాజరయ్యాల చెరువు చూపాలన్నారు. పుస్తక మహోత్సవం మరింత విజయవంతం కావాలని ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమానికి ముందుగా స్థానిక అద్దంకి బస్టాండ్ సెంటర్ నుండి పివిఆర్ గ్రౌండ్స్ వరకు పుస్తక ప్రియుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ, విజయవాడ బుక్ ఫెస్టివల్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు లక్ష్మయ్య, మనోహర్ నాయుడు, జె బి బి నాయకులు సిపి ప్రసాద్, ఏపీ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చంద్ర నాయక్, చిన్నం పెంచలయ్య, కవి పొన్నూరి వెంకట శ్రీనివాసులు, మంచికంటి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ తహశీల్దార్ అవార్డు గ్రహీత బందెల కిరణ్ కుమార్ కు ఘన సన్మానం



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 21)

15 ఆగస్టు 2025 న పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలో జరిగిన 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ తహశీల్దార్ అవార్డు పల్నాడు జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు చేతుల మీదుగా అందుకున్న మాచర్ల తహశీల్దార్ బందెల కిరణ్ కుమార్ ను గురువారం దళిత బహుజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మాచర్ల తహశీల్దార్ ఆఫీస్ నందు శాలవాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపకులు, రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ మాచర్ల తహశీల్దార్ బందెల కిరణ్ కుమార్ కు ఉత్తమ తహశీల్దార్ గా అవార్డు రావడం గర్వంగా ఉందని, మాచర్ల తహశీల్దారుగా బాధ్యతలు చేపట్టిన అతికొద్ది కాలంలోనే మాచర్ల మండల ప్రజల మన్ననలు పొందినటువంటి వ్యక్తి కిరణ్ కుమార్ అని, ఆయన వివిధ సమస్యలు పై తహశీల్దార్ ఆఫీసుకు వస్తున్నటువంటి అర్జీదారులను ప్రజలను ఆప్యాయతగా పలకరిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న మంచి మనసున్న తహశీల్దార్ కిరణ్ కుమార్ అని భవిష్యత్తులో మరెన్నో అవార్డులు తీసుకోవాలని ఉన్నత పదవులు చేపట్టాలని భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరారు .

దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరు మాట్లాడుతూ మాచర్ల తహశీల్దార్ బందెల కిరణ్ కుమార్ కు అవార్డు రావడం పట్ల అభినందనలు తెలియజేశారు. ఇలాంటి మంచి తహశీల్దార్ మాచర్ల మండలానికి రావడం మండల ప్రజలంతా గర్వించదగ్గ విషయం అన్నారు.

తహశీల్దార్ కిరణ్ కుమార్ కు అభినందనలు తెలియజేసిన వారిలో శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు గురజాల అప్పారావు, దళిత సీనియర్ నాయకులు పొన్నాల ప్రవీణ్ కుమార్ నాగేండ్ల కాటయ్య, జై భీమ్ రాష్ట్ర అధ్యక్షులు పట్టా ప్రభుదాస్, వికలాంగుల సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు షేక్ నాగూర్ మీరా, తదితరులు ఉన్నారు.



# సీనియర్ సహాయకుడికి ఘన సన్మానం



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఆగస్టు 21)

స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు సీనియర్ సహాయకులుగా పనిచేస్తున్న సిహెచ్ కోటేశ్వర్‌రెడ్డి ఈ నెల ఆగస్టు 15న ఉత్తమ సహాయకులుగా అవార్డు పొందారు. ఈ సందర్భంగా వారిని ఇంచార్జి ఎంపీడీవో బుర్రి చంద్రశేఖర్‌రావు ఆధ్వర్యంలో గురువారం ఎంపీడీవో కార్యాలయంలో పూలమాలలతో దుశ్యాలతో ఘనంగా సన్మానించి అనంతరము మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ఎంపిడిఓ చంద్రశేఖర రావు మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉద్యోగి తన విధుల పట్ల సక్రమంగా విధులు నిర్వహించినట్లయితే ఇలాంటి అవకాశాలు ఎవరికైనా దక్కుతాయన్నారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత సిహెచ్ కోటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ తన పై ఇంత ప్రేమ చూపిన కార్యాలయ సిబ్బందికి, పంచాయతీ కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# కారు బైక్ ఢీ వ్యక్తి మృతి



(షణ్ముఖ వెలుగు, కొండపి, ఆగస్టు 21)
కొండపి మండలం ముప్పవరం ఎస్సీ కాలనీ దగ్గర సాయంత్రం 5 గంటల సమయంలో కారు బైకు ఢీకొనడంతో వ్యక్తి గాయాల పాలవడంతో హాస్పిటల్‌కి 108 వాహనంలో ఒంగోలు రిమ్స్‌కు తరలిస్తుండగా మృతి చెందాడు. పెరిదేపి గ్రామానికిచెందిన వ్యక్తి గుర్తించారు మృతుని పేరు ప వులు వయసు 55 మోటార్ సైకిల్ పై పెన్నాయిలు బాటిల్స్ అమ్ముకుంటూ జీవన సాగిస్తూ ఉన్నాడు. అమ్ముకొని పెరిదేపి వచ్చే క్రమంలో కారు ఢీకొని మృతి చెందాడు. కేసు నమోదు చేసి కొండపి ఎస్ఐ ప్రేమ్ కుమార్ విచారిస్తున్నారు.

# కార్పొరేట్ సంస్థలకు వ్యతిరేకంగా కరేడు గిరిజన యానాది రైతుల ఐక్యత



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 21)
ఉలవపాడు మండల పరిధిలోని కరేడు పంచాయతీలో నివసించుచున్నటువంటి గిరిజన యానాదులము. మేము కరేడు రైతులను నమ్ముకుని వారి పొలంలో పనిచేసుకుంటూ జీవనోపాధి కొనసాగిస్తున్నాము. కరేడు రైతులను ఆధారం చేసుకుని మేమందరం కూడా ఒక్కొక్కరము మా తాతలు ముత్తాతలు సంపాదించిన భూమి సాగు చేసుకుంటూ ప్రస్తుతం నడుస్తున్న వాతావరణన్ని బట్టి పొలంలో ఏ టైములో ఏది సాగు చేస్తే అనుకూలంగా ఉంటది అని అందరము కూడా ఓరి కొయ్యగానే పిల్లి పెసర సజ్జ పెసర మినుము పత్తి ఇదేవిధంగా మొదలగు అంతర పంటలు కన్నతల్లి లాంటి పొలాన్ని నమ్ముకుని నాలుగు తరాల నుండి ఈ విధంగా వలస జీవులైన మేము స్థిరంగా నిలబడి ఉండడానికి కారణం ఈ యొక్క భూమి పక్కా ఇల్లు ఏ విషయంలో ప్రభుత్వం వారు చేస్తున్న వైఖరి అని యానాది సంఘాల మహాకూటమి కత్తి బాలకోటయ్య గిరిజన యానాది మన యానాదులు ఈరోజుకు ఎకరామా రెండు ఎకరాలు మూడు ఎకరాలు సంపాదించారంటే చాలా గొప్ప విషయము. ఇలాంటి తరుణం మళ్లీ రావాలంటే మన తరాలు మన బిడ్డల తరాలు సెలవు.( ధర్మారెడ్డి సంఘం) ఇందిరా నగర్ కాలనీ వాసులకు ఈరోజు కూడా త్రాగునీటి సదుపాయం లేదు. కావున ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించగలరని మన కన్నతల్లి లాంటి భూమి ఒడిలో ఈ విషయాలు చర్చించడం జరిగింది. సేవ్ కరేడు సేవ్ ల్యాండ్ విషయంలో మేమందరము మాకు ఉన్న భూమి ఒక సెంటు కూడా కార్పొరేట్ సంస్థలకు ఇచ్చేది లేదని ముక్తకంఠంతో ఏక నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో చేవూరు వెంకటేశ్వర్లు చేవూరి కోటయ్య కత్తి శ్రీను కత్తి రాము చేవూరి కృష్ణ చేవూరి త్యాగరాజు చౌటూరి మాధవరావు కత్తి వీరరాఘవులు బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.



# స్వర్ణాంధ్ర కార్యక్రమాలను వెబ్ సైట్‌లో పొందుపరిచాం

## జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి







(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, ఆగస్టు 21)
స్వర్ణాంధ్ర కార్యక్రమాలపై కేపిఐసి 95% వివరాలను వెబ్ సైట్‌లో పొందుపరిచామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఏపీ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ విజయానంద్ దృష్టి కి తీసుకు వెళ్లారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై రాష్ట్ర రాజధాని అమరావతి నుంచి గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. స్వర్ణాంధ్ర, జలశక్తి మిషన్, స్వామిత్వ, స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర, ప్రభుత్వ సేవలు-ప్రజాభిప్రాయంపై సి ఎస్ సమీక్షించారు. స్వర్ణాంధ్ర కార్యక్రమాలపై స్పష్టమైన నివేదికలను పంపామని కలెక్టర్ వివరించారు. క్షేత్రస్థాయిలోని అంశాలపై ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షిస్తున్నామన్నారు. ఎక్కడ సమస్యలు ఉత్పన్నంగాకుండా పర్యవేక్షిస్తున్నామన్నారు. స్వామిత్వ సర్వే గ్రామాల్లో జరుగుతుందన్నారు. గ్రామ కంఠం ఆధారంగా సర్వే పక్కాగా జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తుగా అన్ని చర్యలు చేపట్టామన్నారు. ఈ సమావేశంలో జిల్లా నుంచి ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత ఉపకరణాల నిర్ధారణ శిబిరం ప్రారంభం

## ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 21)
ఒంగోలులోని ఏబీఎం స్కూల్ లో ప్రకాశం జిల్లా సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత ఉపకరణాల నిర్ధారణ శిబిరాన్ని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు ప్రారంభించారు. ప్రతి విభాగాన్ని సందర్శించి అక్కడ వారికి చేస్తున్న పరీక్షలను ఆయన పరిశీలించారు. కంటిచూపు, వినికిడి, శారీరక వైకల్యం కలిగిన పిల్లలతో కూడా దామచర్ల మాట్లాడారు. ఉచిత ఉపకరణాల నిర్ధారణ శిబిరం చక్కగా జరుగుతుండటం పట్ల డీఈఓ కిరణ్ కుమార్ ను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం దామచర్ల జనార్ధన్ రావు మీడియాతో మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలుగల పిల్లల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అలాంటి పిల్లల కోసం ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాల గురించి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వేమూరి బుజ్జి, మునిసిపల్ మాజీ చైర్మెన్ యక్కల తులసిరావు, ఒంగోలు మండల విద్యాశాఖ అధికారి కిషోర్ బాబు, తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షుడు బండారు మదన్, ప్రధాన కార్యదర్శి బొడ్డపాటి వెంకట్, డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ (బుజ్జి) నాయకులు వెంకటేశ్వరరెడ్డి, తాతా ప్రసాద్, విభిన్న ప్రతిభావంతుల విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాయి, ఐఈ కో ఆర్డినేటర్ నాగేంద్ర నాయక్, ఏబీఎం స్కూల్ కరస్పాండెంట్ రవిచంద్ర, అంగన్వాడి సాధికార సమితి నగర కార్యదర్శి లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.









# మాజీ సర్పంచ్ కంచర్ల మాలకొండయ్య దశదిన కర్మకు హాజరైన టొబాకో బోర్డ్ అధికారులు



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఆగస్టు 21)
పొగాకు బోర్డులో పనిచేసిన అధికారులు తోటి రైతుల అభివృద్ధికి తన వంతు సహాయ, సహకారాలు అందించిన దివంగత కంచర్ల మాలకొండయ్య దశదిన కర్మకు హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పొగాకు బోర్డు పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బండ్లమూడి నాగేశ్వర మిత్ర విశ్రాంత మేనేజర్లు ఎలమంచిలి విజయకుమార్ కడియాల చంద్రశేఖర రావు గూడూరు ఉమామహేశ్వరరావు విశ్రాంత క్షేత్ర సహాయకులు మన్నేపల్లి వరప్రసాదరావు కాసరనేని సాంబశివరావు రైతు నాయకులు పొన్నగంటి రామయ్య దామా వెంకటేశ్వర్లు, గుండాల కొండారెడ్డి, బొలినేని రామారావు, పాల్గొని నివాళి అర్పించారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన శ్రీ హర్షిణి విద్యార్థిని గేరా అభిద్న



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 21)
క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కాకుండా మానసిక , శారీరిక ఎదుగుదలకు ఎంతో ఉపయోగపడతాయని క్రీడలలో రాణించిన వారు విద్యలను రాణించటానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయని శ్రీ హర్షిణి విద్యాసంస్థల చైర్మన్ గోరంట్ల రవికుమార్ అన్నారు. నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అమరావతి ఛాంపియన్షిప్ కప్ పోటీలలో భాగంగా శ్రీ హర్షిణి జూనియర్ కాలేజీ విద్యార్థిని గేరా అభిద్న జిల్లా స్థాయిలో జరిగిన వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించి జోనల్ లెవెల్ పోటీలకు అర్హత సాధించి, ఈనెల 20, 21వ తేదీలలో గుంటూరు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నందు జరిగిన ఏడు జిల్లాల నుండి ప్రాతినిధ్య వహించిన జోనల్ లెవెల్ పోటీలలో కాంస్య బహుమతి గెలుచుకొని ఈనెల 24వ తేదీన తిరుపతిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటుందని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ హర్షిణి జూనియర్ కాలేజీలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో చైర్మన్ గోరంట్ల రవికుమార్ మాట్లాడుతూ మా కాలేజీ విద్య తో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యతనిస్తుందని దానిలో భాగంగా ఈరోజు గేరా అభిద్న అమరావతి ఛాంపియన్షిప్ కప్ రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొనడం చాలా ఆనందకరమైన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గేరా అజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువు , క్రీడలు రెండు, రెండు కళ్ళుగా భావించి ఉన్నత స్థాయిలో ఎదగటానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ హర్షిణి విద్యాసంస్థల కరస్పాండెంట్ గోరంట్ల కవిత, కళాశాల డీన్ డి. ఆంజనేయులు, జనరల్ మేనేజర్ శివరాం, ప్రిన్సిపల్ రమేష్ కళాశాల అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ వర్కర్స్ గత సమ్మె కాలం నాటి మినిట్స్ కాపీలకు జీవో ఇవ్వాలి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 21)
అంగన్‌వాడీ వర్కర్స్, గత సమ్మె కాలం నాటి మినిట్స్ కాపీలకు జీవో ఇవ్వాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ఎఫ్ ఆర్ ఎఫ్ యాప్స్, ఆన్‌లైన్ వర్క్ పనివారాన్ని తగ్గించాలని ఒంగోలు ఎం ఆర్ ఓ ఆఫీస్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. వివరాలు స్థానిక ఒంగోలు ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఏపీ అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ ఒంగోలు ప్రాజెక్ట్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం సందర్భంగా సిఐటియు ఒంగోలు నగర కార్యదర్శి టి మహేష్ 2019 సంవత్సరం నుండి నేటి వరకు అంగనవాడి వర్కర్స్ గత ప్రభుత్వం వేతనాలు పెంచలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యూనియన్ గా అనేక దఫాలుగా వేతనాలు పెంచాలని, గత 42 రోజులు పాటు చారిత్రక సమ్మె చేసిన సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన సమ్మె కాల మినీ కాపీలకు జీవోలు ఇవ్వాలని తదితరు డిమాండ్ల పైన రాష్ట్ర ప్రభుత్వాన్ని అనేకమార్లు వినతి పత్రాలు ఇవ్వటం జరిగింది. ఒకవైపు నిత్యవసర ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి అంగన్వాడీ కార్మికులు వేతనాలు పెంచడంలో రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుంది, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అంగనవాడి కార్మికులకు వేతనాలు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు ,ఆన్లైన్ పని భారాన్ని ఎఫ్ ఐ ఆర్ యాప్ ను రద్దు చేయాలని అంగన్వాడి కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని తదితరు డిమాండ్లు పరిష్కారం చేయాలని అన్నారు, ధర్నా అనంతరం ఎమ్మార్వో ఆఫీసు జూనియర్ అసిస్టెంట్ ఎస్ శ్రీలక్ష్మికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో యూనియన్ ఒంగోలు ప్రాజెక్ట్ కార్యదర్శి కె ఎమీమా, రాజేశ్వరి, అంజున, జయలక్ష్మి, విజయ, మంజు, పద్మ, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారం కోసం నేడు చీఫ్ విప్ జీవీ ప్రజాదర్బార్



(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఆగస్టు 21)
వినుకొండ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికై శుక్రవారం ప్రభుత్వ చీఫ్ విప్ కార్యాలయ%శీ% లో 'ప్రజాదర్బార్' నిర్వహిస్తున్నట్లు కార్యాలయ వర్గాలు గురువారం ఒక ప్రకటనలో తెలిపాయి. ప్రజా దర్బార్ కు ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారని వెల్లడించారు. ఈ సందర్భంగా సమస్యలు ఉన్నవారు నేరుగా చీఫ్ విప్ జీవీని కలసి సమస్యలు వివరించవచ్చని ఆయన కార్యాలయం ప్రతినిధులు సూచించారు. వినుకొండ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని 5మండలాల నుంచి ప్రజలు ప్రజాదర్బార్ కు తరలివచ్చి ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరి వద్ద విజ్ఞాపన పత్రాలు చీఫ్ విప్ జీవి స్వయంగా స్వీకరించి సాధ్యమైనంత మేరకు తక్షణమే పరిష్కారాలు చూపిస్తారని పేర్కొన్నారు. మిగిలిన వాటికి వినతుల ద్వారా వచ్చే సమస్యలు ఇక్కడి నుంచే విభాగాల వారీగా విభజించి సంబంధిత శాఖలకు పంపి పరిష్కారానికి కృషి చేస్తారన్నారు.

# చెడు వ్యసనాలకు బానిసై బైక్ చోరీలకు పాల్పడుతున్న యువకుడు అరెస్ట్



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఆగస్టు 21)
సీసీ కెమెరాల సహాయంతో బైక్ దొంగలను అరెస్టు చేసినట్లు మార్కాపురం సీఐ సుబ్బారావు తెలిపారు. గురువారం స్థానిక సీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రెండు బైకులను స్వాధీనం చేసుకొని ఒకరిని అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా వాహనదారులు ప్రయాణం చేసేటప్పుడు తమ వాహనాలను బస్టాండ్, రైల్వే స్టేషన్లో, పార్కింగ్ ప్లేస్లోనే పెట్టాలని హితవు పలికారు.

# పీజీ ఎంట్రన్స్ ఫలితాల్లో దర్శి యువకుడికి అత్యుత్తమ ర్యాంక్



(షణ్ముఖ వెలుగు, దర్శి ఇన్‌ఛార్జి, ఆగస్టు 21)
వైద్య విద్య పీజీ ఎంట్రన్స్ పరీక్షా ఫలితాల్లో దర్శి మండలం అబ్బాయపాలెం గ్రామానికి చెందిన ఇరుగుల వెంకట వంశీ కృష్ణారెడ్డి జాతీయ స్థాయిలో 2363 అత్యుత్తమ ర్యాంక్ సాధించారు. దీంతో ఉపాధ్యాయులైన తల్లిదండ్రులు ఇరుగుల వెంకట రమణా రెడ్డి, రాధలతో పాటు గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తూ వంశీకి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. హైదరాబాద్ ఉస్మానియా మెడికల్ కళాశాల నందు యంబిబియస్ పూర్తి చేసిన వంశీ కృష్ణారెడ్డి గతంలో యంబిబియస్ ఎంట్రన్స్ పరీక్షా ఫలితాల్లో కూడా జాతీయ స్థాయిలో 1859,రాష్ట్ర స్థాయిలో 117 ర్యాంక్ సాధించారు. వంశీ కృష్ణారెడ్డి వైద్యునిగా ప్రజలకు మంచి వైద్య సేవలు అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# ప్రజలను చైతన్య పరిచే శక్తి 'పాట'కు ఉంది

**పేదలకు భూములను పంచింది,**
**కార్మికులకు హక్కులు కల్పించింది పాట**
**ఏపీ ప్రజానాట్యమండలి**
**రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు**
**రెండవ రోజు ఉత్సాహంగా కొనసాగుతున్న ఒంగోలు కళా ఉత్సవాలు**
**ఆకట్టుకుంటున్న ఏపీ ప్రజానాట్యమండలి ఆట, పాట, మాట**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 21)
ప్రజలను చైతన్యపరిచి, ఉద్యమ మార్గంలో నడిపే శక్తి పాటకు ఉందని ఏపీ ప్రజానాట్యమండలి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు (అన్న) పేర్కొన్నారు. సిపిఐ రాష్ట్ర 18వ మహాసభలను పురస్కరించుకొని ఒంగోలులోని సిబిఎన్ రీడింగ్ రూమ్ హాలులో ఏపీ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఒంగోలు కళా మహోత్సవాలు రెండవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ఏపీ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నల్లూరు వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదలకు భూములు పంచింది, కూలి రేట్లు పెంచింది, కార్మికులకు హక్కులను, చట్టాలకై నిర్వహించిన పోరాటాలకు ఆయుధం అయింది పాట అని అన్నారు. ఏపీ ప్రజానాట్యమండలి పాటను తన ఆయుధంగా మలుచుకొని ప్రజా సమస్యల పరిష్కారం కోసం, ప్రజా చైతన్యం కోసం, సమాజంలో నెలకొని ఉన్న రుగ్మతలను రూపుమాపటం కోసం కళా ఉద్యమం కొనసాగిస్తుందని పేర్కొన్నారు. కళా ఉత్సవాల పేరుతో నిర్వహిస్తున్న కళారూపాలను ప్రజలు కళాకారులను ఉత్సాహపరచాలని ఈ సందర్భంగా కోరారు. సినీ గేయ రచయిత ఎస్.కె మీరా మాట్లాడుతూ పామరులకు సైతం వేదిక ఇచ్చిన గొప్ప చరిత్ర కమ్యూనిస్టు పార్టీ ది అని పేర్కొన్నారు. తాను చదివింది మూడో తరగతి అయినా ఎర్రజెండా నీడలో ఎన్నో పాటలు, ప్రజా ఉద్యమాలలో పాల్గొని పేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పించానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అన్న నల్లూరి సారథ్యంలో శిలగా ఉన్న తాను శిల్పంగా తయారయ్యారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తాను రాసిన భక్తి కోరిన బలి, కనురెప్ప, చర్లపల్లి భూ పోరాటం, పద్మవ్యూహం అంటే నాటికలు ఎంతో ప్రజాదరణ పొందాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. సభలో ఇంకా ధూళిపాళ్ల సీతారామయ్య, ఏపీ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు చంద్ర నాయక్, కార్యనిర్వాహక కార్యదర్శి ఆర్ రామకృష్ణ, కోశాధికారి ఆర్ పిచ్చయ్య, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్కె నజీర్ పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందుగా ప్రజానాట్యమండలి కళాకారులు ప్రదర్శించిన డప్పు నృత్యం, అనంతపురం జిల్లా ప్రజానాట్యమండలి కళాకారులు ప్రదర్శించిన విప్లవమా వర్ధిల్లు, ఆసాది ఆసాది, ఎర్రని జెండా వెలుగుల జెండా నృత్య రూపకాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అలాగే కళాకారులు ఆలపించిన విప్లవమా విప్లవమా మీది మరువని చెరితేనమ్మ, భరతమాత తల్లడిల్లుతున్నది , ఈ మనువాదుల రాజ్యంలో, గద్దర్ రచించిన తెచ్చి పెడితే తిని కూర్చుంటావు, జోలాలి జోలాలి, వంగపండు రచించిన చిన్నది కాదయ్యో మంచి పాటలు ప్రజలను చైతన్య పరుస్తూ, ఆలోచనలు రేకెత్తిస్తూ, మంత్రముగ్ధులను చేస్తూ, ఉర్రూతలూగించాయి. అనంతరం విశాఖ జిల్లా కళాకారులు ప్రదర్శించిన ఓ రాక్షసుడు నాటిక ఆర్ఎస్ఎస్ కనుసన్నలలో మోదీ పాలనను గుర్తు చేస్తూ సాగింది.







# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సతీమణి వసంత లక్ష్మి



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఆగస్టు 21)
మండల కేంద్రమైన తర్లపాడులోని నాయుడుపల్లి కాలనీలో నివాసం ఉంటున్న మేకల చంద్రమౌళీశ్వర రావు కు రూ. 2,98,332 రూపాయలు చెక్కు ను, ఎర్రదేశి హేమలత కు రూ. 44,729 చెక్కును, తాడి వారి పల్లి గ్రామానికి చెందిన నల్లబోతు ల సంజీవయ్యకు రూ. 49,665లు, తుమ్మలచెరువు గ్రామానికి చెందిన షేక్ బాబుకు రూ. 52,205 రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూరాష్ట్రముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు పేద బలహీన వర్గాల కుటుంబాలకు ఆశాజ్యోతి గానిలిచారన్నారు. ఈ ముఖ్యమంత్రి పరిపాలనలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో ఉంటారన్నారు. ప్రతి పేద వాడి గుండెల్లోసీఎంచంద్రబాబునాయుడు నిలిచిపోయారన్నారు. గత పాలనలో రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి కనిపించలేదన్నారు. చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెంది, దేశంలోనే మన రాష్ట్రాన్ని అగ్రస్థానం నిలబెడతారన్నారు, ఈ ముఖ్యమంత్రి కి రాష్ట్ర ప్రజల ఆశీర్వాదాలుఎల్లవేళలా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో, మండల టిడిపికన్వీనర్ఉడుముల చిన్నపరెడ్డి,గోపీనాథ్చౌదరి,నంబుల లక్ష్మయ్య, కందుల చిట్టిబాబు, కే శ్రీనివాసులు, ఏరువా వెంకటరెడ్డి, వి,రాజారాంరెడ్డి, జి నరసింహ, కొప్పుల కాశిరెడ్డి, గ్రామ, మండల టిడిపి నాయకులు, ఆమెతో పాటు మార్కాపురం మున్సిపల్ మహిళ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.










On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com